శనివారం
6-4-2024
సంపుటి : 20 సంచిక : 206
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## శాంతి స్వరూప్ కన్నుమూత

*తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి – సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం*




**హైదరాబాద్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యు లు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు.

2

# పాంచ్ న్యాయ్... పచ్చీస్ గ్యారెంటీ

- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- పంటలకు కనీస మద్దతు ధరలు
- వ్యవసాయ పరికరాలపై జిఎస్టి రద్దు
- మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు
- దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
- విద్యారుణాల రద్దుకు నిర్ణయం
- పెట్రోల్,డీజిల్ ధరల తగ్గింపు
- ప్రతి పేద కటుఉంబానికి ఏటా లక్షనగదు బదిలీ
- యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
- రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు
- రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు
- ఎలక్టోరల్ బాండ్స్, పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ




ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్శణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది.

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్‌టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ ➤ మిగతా 2వ పేజిలో..

# లతోర్కల్లు రాజ్యమేలుతున్నరు

- ప్రభుత్వ అసమర్థతో సంక్షోభంలో వ్యవసాయరంగం
- పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు
- మేము సస్యశ్యామలం చేసిన రాష్ట్రం ఆగమైంది
- నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం
- మీ వీపులు విమానం మోగించేందుకు సిద్దంగా ప్రజలు
- రైతుబంధు, రుణమాఫీ, దళితబందు, తులం బంగారం ఏమయ్యాయి
- కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెసిఆర్ విమర్శలు



**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వ కుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్దుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.
➤ మిగతా 2వ పేజిలో..

- ప్రభుత్వ అసమర్థతో సంక్షోభంలో వ్యవసాయరంగం
- పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు
- మేము సస్యశ్యామలం చేసిన రాష్ట్రం ఆగమైంది
- నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం
- మీ వీపులు విమానం మోగించేందుకు సిద్దంగా ప్రజలు
- రైతుబంధు, రుణమాఫీ, దళితబందు, తులం బంగారం ఏమయ్యాయి
- కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెసిఆర్ విమర్శలు



2

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి

భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు.

## తుక్కుగూడ సభకు భారీగా ఏర్పాట్లు

- నేటి ఎన్నికల సభకు హాజరవుతున్న అగ్రనేతలు
- అసెంబ్లీ తరహాలో చరిత్ర సృష్టించాలని రేవంత్ లక్ష్యం

➤ మిగతా 4వ పేజిలో..

## ఇండియా కూటమిదే ఘన విజయం

- ప్రధాని ఎవరన్నది ఫలితాల తరవాతే నిర్ణయం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పష్టీకరణ



2

# పదేళ్లో చేసింది ట్రయల్ మాత్రమే

**చేయాల్సింది ఇంకా చాలావుంది - చురు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**జయపుర:** భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్యకూటమి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు 'ట్రయిలర్' మాత్రమేనని, చేయాల్సింది మాత్రం చాలానే ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్ లోని చురులో శుక్రవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, గత పదేళ్లలో సాధించిన ప్రగతి కంటే చేయాల్సింది చాలా ఉందని, ఎన్నో కలలు ఉన్నాయని, దేశాన్ని తాము ముందుకు తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. ఫిబ్రవరి 26న నేను చురు వచ్చినప్పుడు ➤ 2వ పేజిలో..



## అన్న వస్త్రాల కోసం పోతే...
# ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యింది

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు
- ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు
- బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ నేతల సమావేశంలో హరీష్ రావు

**మెదక్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్న పేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశా రన్నారు. ఒకసారి మోసపోయారు... ➤ 2వ పేజిలో..



# హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలి


- అందుకు జగనన్నను ఓడించాల్సిందే
- హత్యకేసు నిందితుడికే మళ్లీ కడప టికెట్
- అందుకే తాను కడప బరిలో నిలిచాను
- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ షర్మిల
- కాంగ్రెస్‌లో చేరిన కిల్ల కృపారాణి కుటుంబం



4

## ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

- హెచ్‌సిఏ తీరుపై దానం ఆగ్రహం
- సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి




**హైదరాబాద్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకక పోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమిని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన ➤ మిగతా 2వ పేజిలో..

## దక్షిణాదిలో సత్తా చాటబోతున్నాం

**కర్నాటకలో 28 స్థానాలు గెల్చుకుంటాం ∘ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ:** ఈ లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాదిలోని అయిదు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సైతం బీజేపీ తన సత్తా చాటుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాకి
➤ మిగతా 2వ పేజిలో..



## షాడో సిఎంగా కెటిఆర్ అధికాం దుర్వినియోగం



2

- తప్పుచేయకుంటే భుజాలు ఎందుకు తుడుముకుంటున్నారు
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు

## తాగునీటి ట్యాంకులో కోతుల మృత్యువాత

- విచారణకు ఆదేశించిన కలెక్టర్ హరిచందన
- బిఆర్ఎస్ రాజకీయంపై మండిపడ్డ ఎమ్మెల్యే



**నల్లగొండ :** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆమె ➤ మిగతా 2వ పేజిలో..

## అన్న వస్త్రాల కోసం పోతే..
## ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యింది

మళ్లీమళ్లీ మోసపోతారా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కులేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ.2లక్షలు రుణమాఫీ కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్దాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ.2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు. కల్యాణ లక్ష్మి లక్షకు తోడు తులం బంగారం ఇస్తానని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేలు ఇస్తామని రేవంత్ మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని అసెంబ్లీలో మంత్రి భట్టి అబద్దాలాడరన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలకు రేవంత్ నియామకపత్రాలు ఇచ్చారన్నారు. చదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామని మోసం చేశారని.. ఇన్ని మోసాలు చూసినంక కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వెంటాడుతామన్నారు. దుబ్బాక ప్రజలను బీజేపీ రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. రఘునందన్‌రావుని దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారన్నారు. పదేళ్లలో సామాన్యులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయని.. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్ముతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

## తాగునీటి ట్యాంకులో కోతుల మృత్యువాత

ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారమే నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్‌తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఇదిలావుంటే గతంలో కొండగట్టు గుట్టల్లో భారీ ప్రమాదం జరిగితే స్పందించని బీఆర్ఎస్ నాయకులు.. కోతులు చనిపోతే రాజకీయం చేయడం సిగ్గుచేటని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ లో వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో కోతులు తాగునీటి కోసం ప్రమాదవశాత్తు వాటర్?ట్యాంకులో పడి చనిపోవడం బాధాకమన్నారు. బీఆర్ఎస్ నాయకులకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఆయన వెంట బ్లాక్? కాంగ్రెస్?అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# పాంచ్ న్యాయ్ పచ్చీస్ గ్యారెంటీ

గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ. 4 వందలు ఇస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రంటీస్‌గా పని చేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. రాష్ట్రాలకు అందాల్సిన నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తాం. మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చామని అన్నారు. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..? కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ వినలేదు.

విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు మీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపూర్ వెళ్లలేదు.. మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నేత దేశానికి మంచి చేయలేరని ఖర్గే పేర్కొన్నారు. వర్కింగ్ కమిటీలో పూర్తిస్థాయిలో చర్చించి మేనిఫెస్టోను తయారు చేసినట్లు పార్టీ నేత, దీని కమిటీ ఛైర్మన్ పి.చిదంబరం తెలిపారు. గత పదేళ్లలో అన్ని రకాల న్యాయాలు ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయ కపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు. మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

# లత్కోర్లు రాజ్యమేలుతున్నరు

ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు. కరీంనగర్‌లో మేం జలధారలు సృష్టించి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించామని.. ఇప్పుడు కేవలం నాలుగైదు నెలల్లోనే ఆ జలధారలు ఎందుకు ఎడారులుగా మారినయని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ప్రశ్నించారు. 'కేసీఆర్ పొలం బాట' కార్యక్రమంలో భాగంగా ఇవాళ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. కాంగ్రెస్ సర్కారు అసమర్థ విధానాలతో ఎండిన పంటలను పరిశీలించారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి మీడియాతో మాట్లాడారు. ప్రెస్‌మీట్‌కు ముందు ఆయన బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. 'ఐదారెండ్ల క్రితం కరీంనగర్‌కు వచ్చినప్పుడు టౌన్‌లో జరిగిన మీడియా సమావేశంలో స్పష్టంగా ఒకమాట చెప్పిన. అప్పుడు నేను, అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, నాటి గవర్నర్ నరసింహన్ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించినం. తర్వాత కరీంనగర్‌కు వచ్చి మీడియాతో మాట్లాడిన. కాళేశ్వరం పూర్తయినందున ఈ జిల్లాలో ఇక నీళ్లకు దోకా ఉండదు, జిల్లాలో నాలుగు సజీవ జలధారలు అమృత ధారలుగా ఉంటయి, నిరంతరం ఈ జిల్లాను కాపాడుతయని చెప్పిన. ఆ సజీవ జలధారలను మేం సృష్టించినం. జిల్లా ప్రజలు వాటి ఫలితాలను అనుభవించిండ్రు' అని కేసీఆర్ తెలిపారు. 'ఆ నాలుగు సజీవ జలధారల్లో ఒకటి మానేరు వాగు. అప్పర్ మానేరు జలాశయం వద్ద మొదలై అన్నారం బ్యారేజీ దగ్గర గోదావరిలో కలిసే వరకు నిరంతరం నీళ్లతో కళకళలాడుతదని చెప్పిన. రెండో జలధార వరద కాలువ. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న వరద కాలువను పూర్తిచేయడమేగాక శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకమనే పేరుతో ఆ వరద కాలువనే రిజర్వాయర్‌గా మార్చి ఒకటిన్నర టీఎంసీల నీళ్లు సంవత్సరం పొడుగూత నిండి ఉండేటట్టు చేసినం. ఇక సంవత్సరానికి తొమ్మిది నుంచి తొమ్మిదిన్నర నెలల వరకు నిండు గర్భిణిలా ప్రవహించే కాకతీయ కాలువ. అది మూడో సజీవ జలధార. గోదావరి మీద నిర్మించిన బ్యారేజీలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికావడం, ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువైతే కాళేశ్వరం నుంచి నింపుకునే విధంగా పునరుజ్జీవం రావడంతో గోదావరి నది 200 కిలోమీటర్లపాటు నిండు జలాలతో ఉండేది. అది నాలుగో సజీవ అమృత ధార. ఈ నాలుగు ధారలు ఏవిధంగా నిండి ఉండెనో, గత ఐదారేళ్లు ప్రజలు వాటిని ఎలా అనుభవించిండ్రో యావత్ ప్రజానీకానికి తెలుసు' అని కేసీఆర్ అన్నారు. 'ఇన్ని జలధారలు సృష్టించి, నాలుగైదేండ్లు చక్కటి ఫలితాలు లభించి, లక్షల టన్నుల ధాన్యం పండించి, ఎంత కావాలంటే అంత తాగునీరు అనుభవించిన కరీంనగర్ ప్రజలు నాలుగైదు నెలల్లోనే ఏం జరుగుతున్నదో చూస్తున్నరు. ఈ జలధారలు ఎడారులుగా మారిపోయినయ్. మిడ్‌మానేరు బ్రిడ్జి మీద నిలబడితే ఒక సముద్రంలో నిలబడిన ఫీలింగ్ ఉండేది. అది ఎండిపోవడంతో మునిగిపోయిన ఊర్లు తేలినయ్. దాన్ని ఒక శ్మశానంలా తయారు చేసిన్రు. లోయర్ మానేరు డ్యామ్ ఎంత అద్భుతంగా ఉండెనో, ఎండకాలం తర్వాత కూడా సగం డ్యామ్ ఎట్ల నిండి ఉంటుండెనే, చుట్టుపక్కల పట్టణాలకు నీళ్లను ఎలా ఇచ్చిందో అంతా చూసిన్రు. గంగుల కమలాకర్ ఇంటికి భోజనానికి వస్తే అక్కడ కరీంనగర్ మేయర్, కార్పొరేటర్‌లు, ప్రజలు చెప్పిన్రు. రోజూ నీళ్లు వచ్చేయి సార్ కరీంనగర్ టౌన్‌లో.. ఇప్పుడు రోజుమార్చి రోజు ఇస్తున్నరు, ఇంక ముందు మూడు రోజులు, నాలుగు రోజులకు ఇస్తరేమోనని భయమైతున్నది అని చెప్పిండ్రు' అని కేసీఆర్ వెల్లడించారు. 'నిండు జలాలతో కళకళలాడిన రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితులు వచ్చినయ్..? ప్రస్తుతం ప్రభుత్వం తెలివి తక్కువ, అసమర్థ, అవివేక, చవట విధానాలవల్ల, అర్భకత్వం వల్ల ఈ దరిద్రం మన రాష్ట్రానికి వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస ఏ ఏడుపు ఏ బాధ, ఏ మంచి నీళ్ల ట్యాంకర్‌లు, ఏ బిందెల కొట్లాటలు, ఏ కాలిపోయిన మోటర్లు కనబడుతుండెనో ఇప్పుడు అదే పరిస్థితి కనబడుతున్నది' అని ఆయన మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువా.. మనుషులు తెచ్చిన కరువా? కాంగ్రెస్ తెచ్చిన కరువా? అంటూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆయన ఎండిపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అనేకమైన అడ్డగోలు అహామీలు ఇచ్చి టెంప్ట్ చేసింది. మంచిగున్నవాళ్ల నోట్లో మట్టికొట్టింది. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. మళ్లీ సిగ్గులేకుండా మళ్లీ ఇవాళ నాలుగైదు హామీలు ఇచ్చారట. ఇది ఎవరిని ఉద్ధరించడానికో అర్థం కావడం లేదు. ఇవాళ పంటలు ఎండని జిల్లా లేదు. కరెంటు మోటర్లు కాలని జిల్లా లేదు యావత్ తెలంగాణలో. పాత తెలంగాణ మళ్లీ పునరావృతమైంది. ఇందిరమ్మ పాలనలో ఇగిలిచ్చిన పరిస్థితైంది ప్రజలదని మనవి చేస్తున్నా'నన్నారు. 'ఇక్కడ బాధాకరం ఏంటంటే.. నీటి నిర్వహణ సామర్థ్యం తెలువనటువంటి లత్కోర్లు రాజ్యమేలుతున్నరు. అసమర్థులు, చవట దద్దమ్మలు రాజ్యమేలుతున్నరు కాబట్టి ఈ పరిస్థితి సంభవించింది. ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాను. కరీంనగర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. కరీంనగర్, మెదక్ జిల్లాలతోపాటు గోదావరి బేసిన్‌లోని జిల్లాలకు ఎందుకు ఈ పరిస్థితి కాలేదు. ఇది కాలం తెచ్చిన కరువా.. మనుషులు తెచ్చిన కరువా? కాంగ్రెస్ తెచ్చిన కరువా? ఈ కరువు కారకులు ఎవరు? ఎవరి అసమర్థత.. తెలివితక్కువ తనం ? ఇవాళ ఇట్లే కిరికిమాటలు, అడ్డగోలు మాటలు, తొండి మాటలతో ఇతరులపై ఆరోపణలు పెట్టి తప్పించుకోవాలనుకుంటున్నరు కానీ.. తప్పించుకోలేరు. నేను హెచ్చరిస్తున్నా ఈ ప్రభుత్వాన్ని. ఖచ్చితంగా ఎండిన పంట రాళ్ల వాన అనుకుంటున్నరు కాదు.. దాని ద్వారా 1.50లక్షల ఎకరాలు పోయింది. 15లక్షల నుంచి 20లక్షల మధ్య ఇవాళ పంటలు ఎండిపోయినయ్. నేను పర్యటించిన నాలుగైదు గ్రామాల్లో.. పర్యటన లేని గ్రామాల్లో రైతులు అడ్డం వచ్చారు. వెధిర, గంగాధర పలుచోట్ల అడ్డం తిరిగి బస్సు ఆపి పంటను చేతికి ఇచ్చి పంట జరిగిందని చెబుతున్నరు. పైకి పచ్చగా కనిపించినా.. కింద నెర్రలుబారిందని చూడుమని పొలంలోపలికి తీసుకెళ్లి చూపించారు. ప్రతి దగ్గర ఇదే పరిస్థితి' ఉందని తెలిపారు. 'నీటి నిర్వహణ సామర్థ్యం లేక.. ఎట్ల వాడాలో తెలియక. ప్రభుత్వ వైఫల్యం ఒక కారణం. పాతబోర్లున్నయని కరెంటుతో పారిద్దామంటే కరెంటు నాణ్యతగా సరఫరా కాకపోవడం, మోటర్లు కాలిపోవడం రెండో కారణం. వెరసి ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఇవాళ పంటలు ఎండినయ్. కొంత మంది అసమర్థులైనటువంటి మంత్రులు వర్షాపాతం తక్కువ ఉంటే మా మీద బదనాం పెడుతున్నరని మాట్లాడుతున్నరు. కొన్ని జిల్లాలో ఏడుశాతం, కొన్ని జిల్లాల్లో 20శాతం, దాదాపు 20-25 జిల్లాల్లో, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షాపాతం కురిసింది. అధిక వర్షాపాతం ఉండగా ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది ? పూర్తిగా ప్రభుత్వ అసమర్థత, ప్రభుత్వ వైఫల్యం తప్పా దీనికి మరే కారణం లేదు. నేనుకూడా దుఃఖంతో చెబుతున్న మాట ఏందంటే.. కాలం కాకపోతే రైతు ఇంత నష్టపోడు. కాలం కాకపోతే దేవుడినో.. ధర్మాన్నో తిట్టుకుంటడు. పంట వేయడు. కానీ పంట వేసి.. పెట్టుబడి పెట్టి.. ప్రతి ఊరిలో రోధిస్తున్నది.. ప్రతి చోట చెబుతున్నది ఏంటంటే.. రూ.22వేలు పెట్టామని కొందరు.. రూ.28వేలు పెట్టామని కొందరు.. పెట్టుబడి పెట్టి గంగపాలైనమ్ సర్ అని బాధపడుతున్నరు. కారణం ఏదీ ? రైతుబంధు మీద ఓ అరాకిరి. ఇప్పుడు వస్తరో..? ఎప్పుడు వేయరో.. చెప్పకపోవడం.. ఏడెకరాలు, మూడెకరాలని.. నాలుగెకరాలని తొండిపెట్టి రైతులను కన్ఫ్యూజ్ చేశారు. ఇప్పటి వరకు రైతులకు వందశాతం రైతుబంధు వేయలేదు. దానిపై ఓ పాలసీ లేదు. చెప్పే ధైర్యం, తెలివితేటలు లేవు' అంటూ గులాబీ దళపతి మండిపడ్డారు.

# పదేళ్లో చేసింది ట్రయల్ మాత్రమే

కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడాన్ని పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, బీజేపీ ఏదైతే చెప్పిందో అది చేసి చూపిస్తుందని అన్నారు. ఇతర పార్టీల్లా కాకుండా బీజేపీ కేవలం మేనిఫెస్టో విడుదల చేయడం కాకుండా 'సంకల్ప్ పాత్ర'తో ముందుకు వస్తుందన్నారు. 2019 'సంకల్ప్ పాత్ర'లో ఏవైతే చెప్పామో వాటిలో దాదాపు అన్నింటినీ నెరవేర్చామని మోదీ చెప్పారు. చురు లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికరమైన పోటీ నడుస్తోంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఫీఖ్ మండేలియాపై గెలిచిన బీజేపీ నేత రకుల్ కాశ్వాన్ ఈసారి పార్టీ మారారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఈసారి ఆయన చురు నుంచి పోటీ చేస్తు?న్నారు. బీజేపీ తమ అభ్యర్థిగా దేవేంద్ర ఝఝూరియాను పోటీలోకి దింపిది. ఏప్రిల్ 19న తొలి విడతలో భాగంగా చురులో పోలింగ్ జరుగనుంది.

బాలాకోట్‌లో 'ఎయిర్ స్ట్రైక్' జరిగింది. టెర్రరిస్టులకు మనం గుణపాఠం చెప్పాం. భరతమాతను ఎట్టి పరిస్థితుల్లోనూ తలదించుకోనీయమని ఆ సమయంలో నేను చెప్పడం జరిగింది. భారత్ సర్జికల్ దాడులు, వాయుదాడులు జరిపినప్పుడు కాంగ్రెస్, విపక్ష కూటమి నేతలు ఆధారాలు చూపించమని ప్రశ్నించారు. దేశాన్ని విభజించడం, సైన్యాన్ని అవమానించడమే కాంగ్రెస్ పార్టీ ఐడెంటిటీ అని మోదీ ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం అంశం విషయంలోనూ మౌనంగా ఉండాలని తమ పార్టీ యూనిట్లకు కాంగ్రెస్ అడ్వయిజరీ జారీ చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ అంశాన్ని మోదీ ప్రస్తావిస్తూ, ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు ముస్లిం సోదరీమణులకు ఎంతో సహాయ పడిందని చెప్పారు. ఎందరో ముస్లిం తల్లులు, సోదరీమణులను ప్రాణాలను కాపడమే కాకుండా ప్రతి ముస్లిం కుటుంబానికి మోదీ రక్షణగా నిలిచారని అన్నారు.

## శాంతి స్వరూప్ కన్నుమూత

శాంతిస్వరూప్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్‌గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతి స్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

ముంబై: రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్క్‌లన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టడం మరింత సులువు కానుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకి రాబోతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో దీన్ని తీసుకురాబోతోంది. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను 2021 నవంబర్‌లో ప్రారంభించింది. ఆర్బీఐ డైరెక్ట్ పోర్టల్ ద్వారా ప్రస్తుతం ప్రైమరీ, సెకండరీ మార్కెట్ ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయొచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు వేలంలో ఈ సెక్యూరిటీలను అమ్మడం/కొనడం చేయొచ్చు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంలో రిటైల్ డైరెక్ట్ పోర్టల్‌కు సంబంధించిన మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేశారు. యాప్ సిద్ధమవుతోందని, త్వరలోనే అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుంచి రూ.14.13 లక్షల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో తొలి అర్ధభాగంలోనే రూ.7.5 లక్షల కోట్లు సేకరించాలనుకుంటోంది. మరోవైపు సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని మరింత విస్తృత పరచాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ మరో నిర్ణయం తీసుకుంది. నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లూ డిజిటల్ కరెన్సీ వాలెట్‌ను అందించే సదుపాయం తీసుకొస్తోంది. ప్రస్తుతం రిటైల్, హోల్‌సేల్ విభాగంలో బ్యాంకులు పైలట్ ప్రాజెక్టుగా ఈ సేవలను అందిస్తున్నాయి. సీబీడీసీ- రిటైల్ వినియోగాన్ని మరింత పెంచాలన్న ఉద్దేశంతో నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు కూడా సీబీడీసీ వాలెట్లను అందించనున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన మార్పులు చేయబోతున్నట్లు చెప్పారు. భారతదేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 645.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, 29 మార్చిన ఈ రికార్డ్ సాధ్యమైంది. కొంతకాలం క్రితం, మన దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే ఆర్బీఐ ఈ సమస్యపై నిశితంగా దృష్టి పెట్టి పరిష్కరించింది. కేంద్ర బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని కొనసాగించింది.

## ఇండియా కూటమిదే
# ఘన విజయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :**అందరి అంచనాలు తప్పుతాయని, ఇండియా కూటమి గన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని ఎవరన్నది కూటమి నేతలు నిర్ణయిస్తారని అన్నారు. మీడియా ప్రచారం చేస్తున్నట్లుగా బిజెపి గెలుపు అసాధ్యమని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న శక్తులకు, వాటిని పరిరక్షించేందుకు నడుం బిగించిన శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. శుక్రవారంనాడిక్కడ పార్టీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం రాహల్ మాట్లాడుతూ, మీడియా ప్రచారం చేస్తున్నట్టు కాకుండా చాలా పోటీపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో ఇండియా' కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2004లోనూ 'ఇండియా షైనింగ్' అంటూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రచారం చేశారని, అయితే అప్పటి ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిందేనని, బీజేపీ ఓటమి చవిచూస్తే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. సైద్ధాంతిక పరమైన ఎన్నికలు గానే 'ఇండియా' కూటమి ఈసారి ఎన్నికల బరిలోకి దిగుతోందని, ఎన్నికల తర్వాతే ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో పలు కీలకాంశాలు చోటుచేసుకున్నాయి. 'పాంచ్ న్యాయ్' సూత్రం ఆధారంగా ఒక్కోన్యాయ్ కింద ఐదు హామీలు చొప్పున మొత్తం 25 హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. రైతు న్యాయం, మహిళా న్యాయం, యువత న్యాయం, కార్మిక న్యాయం, భాగస్వామ్య న్యాయం వంటి ఐదు న్యాయ్‌లు ఇందులో ఉన్నాయి. పేద మహిళలకు ఏటా లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ కొత్త ఉద్యోగాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు, కులగణన నిర్వహించడం, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, కార్మికులకు ఆరోగ్యంపై హక్కుల కల్పన వంటి హామీలు ఇందులో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో మొదలై ఏడు విడతల్లో పూర్తి కానున్నాయి.

## దక్షిణాదిలో సత్తా చాటబోతున్నాం

ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. దక్షిణాదిలో మొత్తం 130 లోక్‌సభ స్థానాలు ఉన్నాయన్నారు. వాటిలో మెజార్టీ స్థానాలు తమ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కర్ణాటకలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలు గెలుచు కుంటామన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకొందని.. అందులో దక్షిణాదిలో గెలుచే స్థానాలే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇక 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయినప్పటికీ.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం విజయం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో జేడీఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీంతో కర్ణాటకలో తమ స్థానం మరింత బలపడిందన్నారు. అయితే గతంలో తమిళనాడు, కేరళలో అంతగా స్థానాలు గెలుచుకో పోయినప్పటికీ.. ఈ సారి మాత్రం అధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందన్నారు. అయితే ఎన్ని సీట్లు గెలుచుకుంటామని మాత్రం చెప్పలేమన్నారు. అయితే ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ రాష్ట్రంలో బీజేపీ స్థానాలను గెలుచుకొంటుం దన్నారు. దక్షిణాదిలో అంటే.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరీలలో కలిపి మొత్తం 130 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** చిట్ట చివరి పేద కుటుంబం వరకు పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని చిట్ట చివరి పేద కుటుంబం వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరే విధంగా అధికారులు కృషి చేసినప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా"బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యన భ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగం లో పొందుపరచబడిందని అన్నారు.

45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం ఏర్పడిందనని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయంఅన్నారు. నేటి తరం యువతకు డా"బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయ నించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్ ,డిపిఓ నారాయణరావు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధకుల సంఘాల నాయకులుఆర్.భద్రయ్య, బి.సారయ్య, సంతోష్ నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థుల
# సేవాదృక్పథం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్05 నేను (నినాదం న్యూస్)** ఎన్ సి సి విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వి.వెంకటేశులు అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ, కుడ అనాధ ఆశ్రమంలో నిరుపేదలకు 25 వేల రూపాయల నిత్యవసర సరుకులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ...... విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. సంపాదించిన వాటిలో కొంతమేరకు అనాధలకు సహాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని అన్నారు. ఉన్నత విద్య ను అభ్యసిస్తున్న నేటి యువత సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు తాము ఉద్యోగాలు సాధించాక నిరుపేద అనాధ ఆశ్రమాలకు ఆర్థిక సాయం అందజేస్తామని వాగ్దానం చేశారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని పరిచయం చేసినందుకుగాను ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం నిరుపేదలకు బ్రెడ్ ,పండ్లు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎల్.రాజేశ్వరి , ఎం.రాజేశ్వరి, మహేశ్వరి, రాము, శ్రీకాంత్, శ్రావ్య, ప్రతిభ ,చైతన్య ,కీర్తి, ప్రవళిక, దివ్య, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE :: RANGA REDDY DISTRICT COURTS:: AT :LB NAGAR**

OS NO. 58 / 2023

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager
... Plaintiff
And
M/s Sri Guru Datta Enterprises and another
...Defendants
To
1. M/s Sri Guru Datta Enterprises Rep. By its Prop. G Anand Kumara HNo. 9-66, Lalitha Nagar, Dilshuknagar, Hyderabad-60
2. Mr. G Anand Kumar HNo. 9-66, Lalitha Nagar, Dilshuknagar, Hyderabad-60

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs4,68,054-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 08-04-2024at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

**By order of the Court.**
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

## నేడే ఛలో తుక్కుగూడ
# తెలంగాణ జన జాతర

- **తెలంగాణ గడ్డపై ప్రకటించే మ్యానిఫెస్టో**
- **భారతావని దశ, దిశ మార్చుతుందని చాటే**

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్)** :నేడే తుక్కుగూడ లో జరగబోయే తెలంగాణ జన జాతర బహిరంగ సభ లో ఏఐసిసి అగ్ర నాయకత్వం చేతులు మీదుగా జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయనున్న గొప్ప శుభ సందర్భంగా మన వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని ఈ జన జాతర సభ ను విజయవంతం చేయాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు.



## బాబు జగ్జీవన్‌రామ్ జీవితం
# ఆదర్శనీయం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 నినాదం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బడుగు బలహీ నవర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు.బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. జగ్జీవన్‌రామ్ అందరికీ అదర్శప్రాయుడని కొనియా డారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కుల రహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు.కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ.సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా
## "క్రోమా" స్టోర్స్‌లో ఆఫర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** ఉగాది పండుగ సందర్భంగా ఎయిర్ కండీషనర్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు మరియు మరిన్ని వస్తువులపై అద్భుతమైన ఆఫర్‌లను ఉగాది రోజున 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' పేరుతోతో అందిస్తున్నట్లు క్రోమా ఒక ప్రకటనలో తెలిపింది.సౌకర్యవంతమైన ఈఎంఐ ప్లాన్‌ల చెల్లింపు సౌలభ్యంతో సరికొత్త గాడ్జెట్‌లతో కస్టమర్‌లు తమ ఇళ్లను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఇది సరైన అవకాశమని పేర్కొంది. ఉగాది రోజున సూపర్ సేవింగ్స్‌తో మీ గాడ్జెట్‌లను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఆఫర్లు అందిస్తున్నామని ఆ ప్రకటన లో వివరిం చింది. ఏసీలు, టీవీలు, రిఫ్రిజిరేటర్‌లపై ఈ అద్భుతమైన ఆఫర్‌లను అందిస్తున్నామనీ,ఈ డీల్‌లను పొందడానికి మీ సమీపంలోని క్రోమాస్టోర్‌ని సందర్శించాలని లేదా ఆన్‌లైన్‌లో www.croma.com,Tata Neuలోషాపింగ్ చేయాలని క్రోమా ఆ ప్రకటనలో కోరింది.

# నగల కొనుగోళ్ళపై భారీ ఆఫర్లు

## కలశ ఫైన్ జ్యువెల్స్ షోరూం ప్రారంభోత్సవంలో సినీ నటి ముచ్చెర్ల అరుణ






**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** లగ్జరీ నగల ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన కలశ ఫైన్ జ్యువెల్స్ "ఏడు వారాల నగలు" ఏప్రిల్ ఐదవ తేదీన తమ షో రూంలో లాంచ్ చేసింది. ఈ సేకరణ పురాతన జ్యోతిష్యం, రత్నాల చుట్టూ ఉన్న సాంప్రదాయ విశ్వాసాలకు అనుగుణంగా రూపొందిద్దుకున్నది. ఇది షోరూమ్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. అలనాటి హీరోయిన్, ప్రముఖ సినీ నటి ముచ్చెర్ల అరుణ ఈ ఆవిష్కరణ వేడుకను ప్రారంభించారు. కలశ ఫైన్ జువెల్స్‌లో అంతర్లీనంగా ఉన్న కాలా తీత గాంభీర్యం మరియు సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ తయారుచేయబడిన ఏడు వారాల నగలను నటి అరుణ రివీల్ చేశారు. ఆమె మాట్లాడుతూ స్త్రీలలో పిల్లల నుండి పెద్దల వరకూ అందరూ నగలు ధరించడానికి ఇష్టపడతారన్నారు. గ్రహ ప్రభావాలకు అనుగుణంగా ఏడు వారాల నగలు రూపొందించి అందించడం నిజంగా అద్భుతమని కొనియాడారు. ఏడవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కలశ ఫైన్ జువెల్స్ యాజమాన్యానికి, సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. "ఏడు వారాల నగలు" సేకరణ రత్నాలతో ముడిపడి ఉన్న సంప్రదాయాలు మరియు నమ్మకాలకు నిదర్శనమని కలశ ఫైన్ జ్యువెల్స్ డైరెక్టర్ అభిషేక్ చందా అన్నారు. సేకరణలోని ప్రతి భాగం వారం రోజుల పొడవునా ఆయా వారాల గ్రహ అధిపతుల ప్రభావాలకు అనుగుణంగా మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చ, పసుపు నీలమణి, వజ్రాలు మరియు నీలి నీలమణి వంటి నిర్దిష్ట రత్నాలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయని ఆయన వివరించారు. సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం మరియు రత్నాల కాలాతీత సౌందర్యాన్ని జరుపుకునే 'ఏడు వారాల నగలు' సేకరణను పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని కలశ అభిషేక్ చందా అన్నారు. తమ షోరూమ్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ నగల కొనుగోళ్ళపై భారీ ఆఫర్లు అందిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కోదాడ మున్సిపాలిటీలో
# పడకేసిన పారిశుద్ధ్యం

- **పట్టించుకోని అధికారులు...**
- **డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారం**
- **దుర్వాసనతో పట్టణ ప్రజలు ఇబ్బందులు...**



**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్)** :కోదాడ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసింది. ఎక్కడకక్కడ కాలువలలో డ్రైనేజీలలో చెత్త చెదారం పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. సమస్య ఉందని చెప్పిన అధికారులు స్పందించడం లేదని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న ప్రధాన కాలువ చెత్తాచెదారం పేరుకుపోయి భయంకరమైన దుర్వాసన వెదజల్లుతుంది. థియేటర్ ఎదురుగానే కాలువ చెత్తాచెదారంతో నిండి నీరు రోడ్డుపై వరకు వస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పై పట్టణ ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే వాహనదారులకు ,పట్టణ ప్రజలకు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం వద్దకు వచ్చి నీరు తాగే క్రమంలో కాలువ నుండి వస్తున్న దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని నెలలుగా చెత్తాచెదారం నిల్వ ఉండడంతో దోమలు చేరి , ఎక్కడ విష జ్వరాలు ప్రబలుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ చౌరస్తా వద్ద వివిధ పార్టీ నాయకుల సైతం ధర్నాలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అయినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురి చేస్తుందని పట్టణ ప్రజల పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

**మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్**
Mahaveer Infoway Ltd
CIN: L65910TG1991PLC012704
రిజిస్టర్డ్ చిరునామా: 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016
టెలి: 91-40-66134054, ఫ్యాక్స్ 91-40-66134055, ఇ-మెయిల్:cs@minfytech.com, Web: WWW.MINFY.COM

**అసాధారణ వార్షిక సమావేశపు నోటీసు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం**

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్ యొక్క సభ్యుల అసాధారణ వార్షిక సమావేశము (EGM)ను కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయము 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్ద 30 ఏప్రిల్ 2024 మంగళవారం ఉ॥ 11.00 గం॥లకు నిర్వహించి EGM నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను ముగించెదరు.
EGM సమయంలో నోటీసులో తెలిపినట్లు ప్రత్యేక వ్యాపార లావాదేవీలను నిర్వహించి మరియు EGM నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను వాటాదారులందరికీ వారి ఇ-మెయిల్ చిరునామాలకు పంపడమైనది. EGM నోటీసును పంపించడం తేది: 05.04.2024 నాటికి పూర్తి అయినది.
**రిమోట్ ఇ-ఓటింగ్ నిబంధనలు:**
కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 నిబంధనలతో మరియు ఏవైనా ఇతర వర్తించు నిబంధనలతో, సవరించిన ప్రకారం SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 క్రింద మరియు EGM వద్ద ఇన్‌స్టా పోల్ మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా EGM నోటీసులో తెలిపినట్లు వాటాదారులందరికీ వారి ఓటు హక్కును వినియోగించుకొను సదుపాయం ఏర్పాటు చేసినారని తెలపడమైనది. కంపెనీ వారు ఎలక్ట్రానిక్ ఓటింగ్ సదుపాయం ఏర్పాటు కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (CDSL) వారిని ఏజెన్సీగా నియమించినారు.
**వాటాదారులందరు క్రింద తెలిపిన నిబంధనలను గమనించవలసిందిగా కోరడమైనది:**
a) కటాఫ్ తేది అనగా 23.04.2024 నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించు ప్రయోజిత యజమానులు లేదా సభ్యుల రిజిస్టర్‌లో నమోదైన పేర్ల యొక్క వాటాదారులందరూ EGM ఇన్‌స్టా పోల్ లేదా రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును పొందుటకు అర్హులు. కటాఫ్ తేదీ నాటికి వాటాదారు/ ప్రయోజిత యజమాని (ఒకవేళ ఎలక్ట్రానిక్ షేర్ హోల్డింగ్ అయినచో) పేరుతో నమోదైన షేర్ల పేయిడ్-అప్ వ్యాల్యూపై వారి ఓటు హక్కును నిర్ధారించెదరు.
b) రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము క్రింద తెలిపిన సమయములలో లభ్యమగును:

| | |
|---|---|
| రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభము | ఏప్రిల్ 27, 2024 శనివారం (ఉ. 9.00 IST) |
| రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు | ఏప్రిల్ 29, 2024 సోమవారం (సా. 5.00 IST) |

c) బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ సదుపాయము కూడా EGM వద్ద లభించును.
d) పైన తెలిపిన సమయం ముగిసిన తర్వాత CDSL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడును.
e) EGMకు పూర్వమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానములపై వారి ఓటువేసిన వాటాదారులందరూ AGMకు హాజరవుటకు అర్హులే, కానీ సమావేశములో తీర్మానములపై తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు.
f) ఒక వాటాదారు తీర్మానముపై ఒక్కసారి ఓటు వేసిన తర్వాత తదుపరిగా మార్చుకొనుటకు లేదా EGM లో ఓటు వేయుటకు అర్హి వాటాదారును అనుమతించరు.
g) భౌతిక రూపములో మరియు డిమెటీరియలైజ్డ్ రూపములో వాటాలు కలిగిన షేర్ హోల్డర్‌లకు రిమోట్ ఇ-ఓటింగ్ విధానము ద్వారా అదే విధముగా ఇ-మెయిల్ చిరునామాలతో నమోదుకాని వాటాదారులకు కూడా EGMలోని నోట్స్‌లో అనుమతించబడను.
h) EGM నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.minfy.com మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: https://www.evotingindia.com వద్ద కూడా లభించును.
i) EGM నోటీసు పంపిన తర్వాత కంపెనీ వద్ద వాటాదారులైన ఎవరైన వ్యక్తి మరియు కటాఫ్ తేదీ నాటికి షేర్లు కలిగినవారు ఎలక్ట్రానిక్ విధానములో helpdesk.evoting@cdslindia.com ద్వారా ఓటింగ్ క్రింద EGM నోటీస్‌లో తెలిపిన విధముగా ఇ-మెయిల్ అభ్యర్థన పంపడం ద్వారా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును. అయినప్పటికీ ఇ-ఓటింగ్ కొరకు CDSL వద్ద ఇంతకముందే నమోదైన ఎవరైన వ్యక్తి ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌తో వారి ఓటును వినియోగించుకొనవచ్చును.
**EGM సమయంలో లేదా అంతకుముందు సాంకేతిక సహాయము అవసరమైన షేర్ హోల్డర్‌లకు:**
* భౌతికంగా మరియు/లేదా ఇ-ఓటింగ్ ద్వారా EGMకు హాజరవుటకు సంబంధించి సభ్యులకు ఏవైనా విచారణలు లేదా సందేహాలున్నచో వారు తరచుగా అడుగు ప్రశ్నలు ("FAQs") మరియు హెల్ప్ సెక్షన్ క్రింద helpdesk.evoting@cdslindia.comకు ఇ-మెయిల్ చేయవచ్చును లేదా 022-23058738 లేదా 02223058542 లేదా 022-23058543కు సంప్రదించవచ్చును. మీరు మిస్ తేజశ్వి జోషి, కంపెనీ సెక్రటరీ, రిజిస్టర్డ్ కార్యాలయం: 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ తెలంగాణ, 500016, cs@minfy.com లేదా Tejshvi.joshi@minfytech.com ను కూడా సంప్రదించవచ్చును.

బోర్డ్ డైరెక్టర్‌ల తరఫున మరియు కొరకు
మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్
సం/-
అశోక్ కుమార్ జైన్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00043840)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05.04.2024

# ఇండ్ల దగ్ధంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

## బొట్ల చక్రపాణి సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 32 వ డివిజన్ కాజీపేటలో గత రెండు సంవత్సరాలు గా కాజీపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల పక్కన ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నాలుగు కుటుంబాల ఇండ్లు నిప్పుతో దగ్ధమవడం ఫలితంగా సర్వం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం వారికి ఆర్థిక సాయం చేసి ఆదుకో వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం దేవుడికి దీపం పెట్టి జైరి పోతుల హేమలత పనులకు వెళ్లిపోగా ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో బియ్యం, బట్టలు, టీవీ, అత్యవసర వస్తువులు, పదివేల రూపాయలు నగదు మంటల్లో దగ్ధమయ్యాయని, అలాగే పెండ్యాల తిరుపతి, శ్యామల శంకర్, దేవర రమాదేవి ఇండ్లు పాక్షికంగా దగ్ధమవడంతో పాక్షిక ఆస్తి నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే డొక్కాడే పేదలు ఇల్లు లేక గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. కాలం ఇలా కాటు వేయడం చాలా బాధాకరమని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి, తక్షణమే ప్రభుత్వం వారి గుడిసె స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల కింద ఐదు లక్షల రూపాయలతో, పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుడపాక రాజేందర్, ఎన్నం వెంకటేశ్వర్లు, రమేష్, సంపత్, సుధాకర్, రాజు, రాణి, అనిత, తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE HON'BLE I ADDL.SENIOR CIVIL JUDGE-CUM-CHIEF METROPOLITAN MAGISTRATE-CUM-1 ADDL.SESSIONS JUDGES, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**

O.S.NO.87 OF 2024

BETWEEN:

MARY CHERIYAN
And others .. PLAINTIFFS
A N D

The Tahsildar, Hayathnagar Mandal
And others .. DEFENDANTS
To
D-2 ALL CONCERNED

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as legal heirs of thedeceased Cheriyan S/o Late K C Cheriyan who died on 01-04-2023 in respect of **SCHEDULE 'A' PROPERTY** i.e. All that piece and parcel Premises constructed on Plot No.s 22,23, and 24 (PTIN: HYD07Z0488) in Block No. 22/2, admeasuring 295.56 Sq. Yards or its equivalent to 247.12 Sq. Metres consisting of Ground Floor having plinth area of 1330 Sft., and First Floor having Plinth area of 1330 Sft., in all 2660 Sft with R.C.C Roofing in Survey No. 96/1/A, situated at AUTO NAGAR in BAGH HAYATHNAGAR VILLAGE, Hayathnagar Revenue Mandal, RangaReddy District, under Ward No.4, Block No.10 of GHMC, Hayathnagar Circle (TSIIC-IALA) under Registration Sub District Hayathnagar and bounded by NORTH: Plot No. 25, SOUTH: Plot No.21, EAST: Plot No. 7 & 8, Block No.22 and WEST: 100 Ft. WideRoad No.1 and **SCHEDULE 'B' PROPERTY** i.e., All that piece and parcel of theopen land bearing Plot No.13, in Block No. 28, admeasuring 202.22 Sq. Yards or itsequivalent to 169.08 Sq. Metres in Survey No. 96/1/A, situated at AUTONAGAR in BAGH HAYATHNAGAR VILLAGE, Hayathnagar Revenue Mandal, Rangareddy District under Ward No.4, Block No.10 of GHMX, Hayathnagar Circle (TSIIC-CALA) under registration Sub District: Hayathnagar and bounded by NORTH :Plot No.14 in Block No.28, SOUTH: Plot No.12 in Block No. 28, EAST: Plot No.6 in Block No.28 and WEST: 40 ft Wide Road. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 15.04.2024 at 10.30a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through yourauthorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
BY ORDER OF THE COURT
Sd/-
D.RAVALI,
Advocate,
Hyderabad.

# అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు జగ్జీవన్ రామ్



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** నేడు భారత మాజీ ఉప ప్రధాని, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బషీర్‌బాగ్‌లోని ఫతే మైదాన్ మరియు తార్నాకలోని ఇసుక బావి, శాంతినగర్‌లోని వారి విగ్రహాలకు జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి సేవలను స్మరించుకని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు.. బాబు జగ్జీవన్ రామ్..దేశం గర్వించదగ్గ నాయకులు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయే నాయకుల్లో ఒకరు అని వారు సమాజం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# బిఆర్ఎస్ నేతల గారడీ విద్య !

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కొలువుదీరి..సరిగ్గా నాలుగు నెలలు మాత్రమే అయ్యింది. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..తండ్రీకొడుకులు, అల్లుడు పాఠం అందుకున్నారు. చేనేతలకు బకాయిలు చెల్లించకుండా దస్త్రం పడేసిన కెటిఆర్ లేఖలు గుప్పిస్తున్నారు. చేనేతలపై రాజకీయ కక్షకు దిగారని వలపోస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఓ పరిశ్రమలో అగ్నిప్రమాదం ఏర్పడితే దానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమట. మేడిగడ్డ కుంగితే మాత్రం..కుంగితే తప్పేంది అంటారు. ఇట్లాంటివి ఎన్నో కుంగాయి అట. పళ్లు ఒక్కటి ఊడిపోతే అన్నీ పీక్కోలేము కదా అని కెసిఆర్ అంటాడు. ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతుంటే..2004 నుంచే జరుగుతోంది...దీనిపైనా విచారణ చేయాలంటారు కెటిఆర్. కానీ ఫోన్ ట్యాపింగ్ పై మాత్రం తప్పును ఒప్పుకోవడం లేదు. పదేళ్లపాటు తెలంగాణను అడ్డంగా దోచుకుని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ నేతలకు తమ పాపాలను కప్పిపుచ్చుకోవడమెలా అన్న ధ్యాసలో ఉన్నారు. అందుకు ప్రజల దృష్టిని మళ్లించే టక్కుటమార గారడీ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. లేఖలు రాయడం, నిందలు వేయడం, విమర్శలు చేయడం వంటి విద్యలను ప్రదర్శిస్తున్నారు. ఇక నేనే తెలంగాణ తెచ్చానని బీరాలు పలికిన కెసిఆర్ రైతుల కోసం అంటూ రాజకీయ యాత్రలకు దిగారు. ఈ మధ్య నల్లగొండ జిల్లాలో పర్యటించారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే నీళ్లను సక్రంగా ఇవ్వడం లేదని , కరెంట్ సరిగా రావడం లేదని పాపం నోరెళ్లబెడుతున్నారు. గ్రామాలకు వెళితే ప్రజలు ఏమనుకుంటున్నారో ఈ కుటుంబ సభ్యులు తెలుసుకోవడం లేదు. పార్టీలో ఒక్కొక్కరే జారు కుంటున్నా.. ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. పార్టీ కార్యాలయానికి వాస్తు సరిచేస్తే చాలని భావిస్తున్నారు. ఇలా తిరోగమన చర్యలతో పదేళ్లపాటు తెలంగాణలో రాజ్యం ఏలారు. ఇప్పుడు విమర్శలతో ఎదురుదాడి చేస్తున్నారు. అసమర్థతతో, అక్రమాలు, అభివృద్ది పేరుతో అడ్డగోలు అప్పులతో, అణచివేతలతో పాలన చేసిన కేసీఆర్ పదేళ్ళ అధికారంలో ఒక్కనాడు కూడా ప్రజలను కలవలేదు. ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి దింపేస్తే, ఇప్పుడు బయటకొచ్చి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు. నా ప్రజలెక్కడ అని వలపోస్తు న్నారు. నా రైతులు అంటూ నానా కంగారు పడుతున్నారు. అంతేనా అంటే పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణమంటూ రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టారు. రుణమాఫీ చేయలేదని అంటున్నారు. రైతుబంధు జమ కాలేదని అంటున్నారు. అయితే ఇవన్నీ దొంగ ఏడుపులని ప్రజలకు తెలియదని అనుకుంటున్నారు కాబోలు. కెసిఆర్‌ను నమ్మి ప్రజలు మళ్లీ ఆయనకు ఓట్లేస్తారని భ్రమపడుతున్నారు. మరోసారి మోసపుచ్చేందుకు ప్రయత్నిస్తున్న కేసీఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కర్రుకాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కెసిఆర్ పాలనలో రైతుల ఆత్మహత్యలే జరగలేదని కేటిఆర్,హరీష్ రావులు గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జీరో అని కేసీఆర్ చెప్పారు. కానీ వాస్తవాలను ఎప్పటికప్పుడు పత్రికలు ప్రచురించాయి. ఏ జిల్లాకు వెళ్లినా రైతుల ఆత్మహత్యలు కనిపించాయి. వారికి రైతుబీమా వచ్చింది. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల గురించిన ఎన్‌సీఆర్‌బీ రికార్డులను బయటపెట్టారు. రైతులు చనిపోకపోతే రైతు బీమా డబ్బులు ఎందుకు ఇచ్చారని ఆనాడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పదేపదే ప్రశ్నిస్తూ వచ్చారు. ఇప్పుడు 200మందికి పైగా రైతులు చనిపోయారని పాపం కన్నీళ్లు పెట్టుకుంటున్న కెసిఆర్... ఆనాటి నుంచి రైతుల ఆత్మహత్యలపై లెక్కలు తీయాలని ఎందుకు అడగడం లేదు. వరి వేస్తే ఉరి అని ఆగం చేసింది కేసీఆర్ సర్కారు. వరి కొనుగోలులో తరుగు పేరు మీద రైస్ మిల్లర్లు దోచుకుంటున్నా నోరు మెదపలేదు. రుణమాఫీ ఏక కాలం అని చెప్పి పది సంవత్సరాలు కాలయాపన చేస్తే మీరు ఇచ్చిన పైసలు వడ్డీకే సరిపోయినవి, ఖాతాలు మొండి బకాయిల కింద పడ్డవి. రైతన్నకు బ్యాంకర్లు నోటీస్లు ఇస్తున్నారు. రైతుల పట్ల, ప్రజల పట్ల ఇంత కర్కశంగా ప్రవర్తించిన కెసిఆర్ ఇప్పుడు ఎన్నికల కోసం రైతుల గురించి మాట్లాడటం సిగ్గు చేటు. బలవంతంగా మల్లన్న సాగర్ కింద భూములు లాక్కుంటే ఆందోళన చేస్తే లాఠీలతో కొట్టించి జైల్లో పెట్టించారు. రైతుల పేరుతో రాజకీయం చేయడం కెసిఆర్‌కు మాత్రమే చెల్లుతుంది. లక్ష కోట్ల అప్పు చేసి కాళేశ్వరం కడితే, మూడేండ్లు కూడా గడువకముందే కుంగిపోయినా సోయిరాలేదు. పొలాలు ఎండిపోయి రైతులు దైన్యంగా ఉంటే కరువు పరిస్థితులను వివరించి వారికి ధైర్యం చెప్పాల్సింది పోయి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు కాక మరేమంటారో దొరగారు సెలవియ్యాలి. తన తప్పులను, ప్రకృతి వైపరీత్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మీద నెట్టివేసి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కేసీఆర్, ఆయన కుటుంబం చేయని ప్రయత్నం లేదు. ఆడని అబద్ధం లేదు. మేడిగడ్డలో నీళ్లు స్టోర్ చేయొచ్చు అని, ఎత్తిపోయొచ్చు అని చెబుతున్న కేసీఆర్ మరి తాను అధికారంలో ఉన్నప్పుడు గేట్లు ఎత్తి 27 టీఎంసీల నీటిని బ్యారేజీ నుంచి ఎందుకు వదిలేశాడో, నీళు ఎందుకు ఎత్తిపోయలేదో రైతులకు సమాధానం చెప్పాలి. మీరు అధికారంలో ఉండగానే వర్షాకాలం వచ్చిపోయింది. కాళేశ్వరం, మేడిగడ్డ మీ హయాంలోనే కుంగింది. మరి గత డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కరువు ఎలా తెచ్చిందో వేలపుస్తకాలు చదివిన అపరమేధావి వివిరిస్తే ప్రజలు కూడా జ్ఞనోదయులు అవుతారు. రాజకీయ అస్తిత్వం కోసమే తన ఆరాటం అని ప్రజలకు తెలియదని అనుకుంటే పొరపాటు. బిఆర్ఎస్ పార్టీ నేతలు ముందు రైతన్నకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం కుంగితేనే నీరు కిందికి వదిలామని చెప్పాలి. గత వర్షాకాలంలో సరిగా వర్షాలు పడలేదని చెప్పాలి. కరువుకు కారణం కాంగ్రెస్ కాదు తామే అని చెప్పాలి. గత పదేళ్ల పాపాలను ధైర్యంగా ఒప్పుకోవాలి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజాలు చెప్పాలి. ఎక్కడెక్కడ ఎవరిదగ్గర ఎంతగా పిండారో చెప్పాలి. ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో చెప్పాలి. లిక్కర్ కేసులో నోరు విప్పాలి. చేసిన పాపాలన్నింటికి ప్రజలను బహిరంగ క్షమాపణలు కోరాలి. అప్పుడే వారి నిజాయితీని నమ్ముతారు. లేకుంటే మరోమారు ప్రజలు ఆదరించకపోతారా అనుకుంటే..ప్రజలు అంత త్వరగా నమ్మి పోసపోరని గుర్తించాలి.

# రైతుల ఆదాయం రెట్టింపు కాలేదేం

### దీనికి బిజెపి నేతలు ఎందుకు స్పందించరు - మోడీ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదు

**న్యూఢిల్లీ :** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోడీ గత పదేళ్లలో ఏనాడు వ్యయసాయరంగ అభివృద్ధి గురించి చర్చించలేదు. సాగునీటి తరలింపు, ధాన్యం దిగుబుల పెంపు, ధాన్యం కొనుగోళ్లు, దిగుమతులపై ఆంక్షల విషయంలో స్పష్టమైన విధానం అవలంబించడం లేదు. రైతులు కడుపుమండి రోడ్డెక్కితే మాత్రం లాఠీలతో అణచివేయించారు. నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని రైతన్నలు దేశం నడిబొడ్డున రోడ్డు ఎక్కితే వారిని తీవ్రవాదులనీ, దేశద్రోహులనీ అవమానించి, పిట్టల్లా కాల్చి చంపిన ఘటనలు మరవలేం. రైతు ఆందోళనల సమయంలో కనీసం 500 మంది రైతులు చనిపోయారని గణాంకాలు ఘోషిస్తున్నాయి. రైతులు ఆందోళన చేస్తుంటే మాట్లాడకుండా దాటవేయడం, వారు ప్రేరేపిత ఆందోళను చేస్తున్నారని చెప్పడం సరికాదు. ఢిల్లీలో వారిని అడ్డుకునేందుకు ముళ్ల కంచెలు వేయాల్సిన అసవరం లేకుండా చేయలేకపోయారు. మద్దతు ధరలు దక్కుతాయన్న భరోసా కల్పించలేదు. యూపీఏ హయాంలో ఉన్న నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనగా 2016లో కేందప్రభుత్వం మార్చింది. అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి 2020 వరకూ ఈ స్కీమ్‌ను రాష్ట్రంలో అమలు చేసింది. ఆ తర్వాత అమలు చేయడం ఆపేసినా, బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదో, అప్పుడే ఎందుకు సత్యాగ్రహ దీక్షలు చేయలేదో ఆ పార్టీ నాయకులు రైతులకు సమాధానం చెప్పాలి. కరువు నష్టం కూడా అంతే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగా ఒకరిపై ఒకరు నెపం వేసుకొని కాలం గడుపుతూ అన్నదాతను మోసం చేసారు. పండిన పంటకు మద్దతు ధరలు దక్కడం లేదు. నోట్ల రద్దు మొదలు జిఎస్టీ, సాగుచట్టాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, కార్పోరేట్లకు ఊడిగం, కరోనా కష్టాల్లో ఆర్థిక మందగమనం వంటి అనేకానేక చర్యల కారణంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. బిజెపిలో తన మాటకు ఎదురులేకుండా చేసుకున్న మోడీ నిర్ణయాల కారణంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడి పోతున్నారు. అయినా ఇవేవీ ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదు. చాయ్‌వాలాను అంటూ ప్రజలను నమ్మించి గొంతు కోసిన నేతగా ప్రజల ముందు నిలిచారు. బిజెపికి ఉన్న మంచి అనే ముసుగును వేసుకున్న నియంతగా మోడీ అవతరించారు. కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్నారు. కొత్త వ్యవసాయ బిల్లులు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ఏమాత్రం ప్రదర్శించలేదు. సరికదా ఆందోళన చేస్తున్న అన్నదాతల గురించి పట్టించుకోలేదు. కనీసం వారి మాటలకు విలువ ఇవ్వలేదు. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న లక్ష్యం తప్ప ఎక్కడా రైతులు వారి ప్రయోజనాల గురించి మాట్లాడలేదు. వ్యవసాయాన్ని పండగచేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న మాటలు సాగుచట్టాలతో బూటకమని తేలిపోయింది. ప్రజల ఉద్యమంలో కొట్టుకుపోతామన్న భయంతోనే వాటిని రద్దు చేశారని భావించాలి. సాగుచట్టాలు రైతుల భవిష్యత్‌ను అంధకారంలో పడవేస్తాయని, కార్పొరేట్ల దయా దాక్షిణ్యాలపై వారు ఆధారపడే పరిస్థితి కల్పిస్తాయని వ్యవసాయరంగ నిపుణులు హెచ్చరించినా పట్టించు కోలేదు. రైతుల జీవితాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి నిజంగా వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తాయని భావించి



ఉంటే వాటిపై విస్తృతంగా చర్చించేవారు. ఈ చట్టాలు ఎలా మంచి చేస్తాయో చెప్పలేదు. సాగుచట్టాలు తెచ్చే ముందు చట్టాలపై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడడం కానీ, వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడం కానీ చేయలేదు. ఈ బిల్లులను ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ప్రదర్శించ లేదని తేలిపో యింది. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న ప్రేమను మాత్రమే ప్రకటించింది. తన వైఫల్యాల నుంచి చేతులు దులుపుకునే ప్రయత్నంలో భాగంగా మోడీ సాగుచట్టాలను రద్దు చేశారు. రైతులు సాధించిన అతిపెద్ద విజయంగా ఇది భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది. అయినా రైతుల గురించి నేటికీ చర్చించడం లేదు. ఎలా చేస్తే వ్యవసాయరంగం గట్టెక్కుతుందో ఆలోచనచేయడం లేదు.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లించేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920 - 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ



సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశ ద్రోహం నేరం పై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## ఆధునిక హైదరాబాద్

# వాస్తు శిల్పి 7వ నిజాం

### చివరి నిజాం ఉస్మాన్ ఆలీఖాన్ జయంతి



మీర్ ఉస్మాన్ అలీఖాన్...భాగ్యనగరంలో విడదీయరాని బంధం, సంబంధం, అనుబంధం ఉన్న పాలకుడు. కొందరు ఆయనను ద్వేషించినా, మరి కొందరు ప్రేమించినా, ఆయన హైదరాబాద్ అభివృద్ధికి చేసిన కృషిని అందరూ అభినందించక తప్పదు. కొందరు ఆయన్ను సంకుచిత మనస్తత్వం గలిగిన, కొందరు మతతత్వం గలిగిన పాలకునిగా, మరికొందరు అతన్ని దుర్మార్గుడు అని భావించినా, ఆధునిక హైదరాబాద్ వాస్తుశిల్పిగా, నిర్మాతగా ఆయన జ్ఞాపకం ఉండక మానదు. ప్రణాళికా బద్ధమైన నగరాన్ని అభివృద్ధి చేయడంలో తన దృష్టిని అమోఘం. కృషి అనన్య సామాన్యం. హైదరాబాద్‌కు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కట్టెదుట కనిపించే ఆయన పోషించిన పాత్రను ఎవ్వరూ కాదన లేని వాస్తవం. ఉస్మాన్ ఆలీ ఖాన్ (ఏప్రిల్ 6, 1886 – ఫిబ్రవరి 24, 1967) మహబూబ్ ఆలీ ఖాన్ రెండవ కుమారుడు. క్రీ.శ. 1911లో నిజాం మరణించడంతో ఏడవ అసఫ్ జా బిరుదుతో నైజాం పదవిని అలంకరించాడు. ఈయనే అసఫ్ జాహీ పాలకులలో చివరివాడు. పూర్తి పేరు " ఫతే జంగ్ నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అసఫ్ ఝా. టైమ్ పత్రిక 1937 సంవత్సరం నిజాంను ప్రపంచంలోని అత్యంత ధనవంతునిగా ప్రచురించింది. 1947 ఆగస్టు 15న భారత దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం హైదరాబాదును స్వతంత్ర రాజ్యం చేయడానికి నిజాం ప్రయత్నించగా, నిజాంతో అనేక సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం చివరకు సెప్టెంబరు 13, 1948న ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య జరిపి హైదరాబాదు సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసింది. 1956లో జరిగిన భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వలన నిజాం రాజ ప్రముఖ్ పదవి కోల్పోయాడు. ఆయన 1967 సంవత్సర ఫిబ్రవరి 24 తేదీన మరణించాడు. జమిందార్లు, చిన్న గడీదారులు, దొరలు, తాబేదారులు, నిజాం నవాబుకు కప్పం చెలించే వారు కప్పం ద్వారా వచ్చిన ఆదాయంతో ఎన్నో కట్టడాలు నిజాం నవాబులు నిర్మించారు. అలా నిర్మించిన వాటిల్లో పేర్కొన తగినవి... చిరాన్ ప్యాలెస్... హైదరాబాదు లోని కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనంలో 1940లో నిర్మించబడిన చిరాన్ ప్యాలెస్, 400 ఎకరాల్లో విస్తరించి ఉంది. తెలంగాణ హైకోర్టు...1920, ఏప్రిల్ 20న తెలంగాణ హైకోర్టు ప్రారంభించ బడింది. రాజ్‌భవన్... సోమాజీగూడ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనం ఈ రాజ్‌భవన్. ఇది రాష్ట్ర గవర్నరు అధికారిక నివాసంగా ఉపయోగ పడుతుంది. ఆజా ఖానా ఎ జెహ్రా... మూసీ నది తీరంలో ఆజా ఖానా ఎ జెహ్రా అనే ప్రార్థన మందిరం ఉంది. నిజాం సాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 1918 వ సంవత్సరంలో స్థాపించబడింది. ఇది భారతదేశంలో అతిపెద్ద విశ్వవిద్యాలయాలలో ఒకటిగ్. ప్రాథమిక విద్య తప్పనిసరి చేసింది, పేదలకు ఉచితంగా విద్య అందించారు. సిర్పూరు పేపరు మిల్స్, బోధన్ చక్కెర ఫాక్టరీ, అజంజాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్ప బడినవి. నిజాం స్టేట్ రైల్వే నెలకొల్ప బడింది. 1965 లో, నిజాం భారత్ చైనా యుద్ధం 1962 సమయంలో 5000 కిలోల బంగారంన్ని యుద్ధ నిధికి అందించాడు. నిజాం హిందువులు, ముస్లింలను తన రెండు కళ్ళుగా భావించి, అనేక దేవాలయాల పురోగతి కోసం అనేక సార్లు బంగారు, డబ్బుని విరాళంగా ఇచ్చాడు. నిజాం రాష్ట్ర రికార్డును పరిశీలిస్తే, మీర్ ఉస్మాన్ అలీఖాన్ 82,825 లను యడ్గిర్గుట్ట ఆలయానికి, 50,000 రూపాయల భద్రాచలం ఆలయం, 80 వేల రూపాయలకు తిరుపతి వెంకటేశ్వర ఆలయానికి దానం చేశాడని తెలుస్తున్నది. 1932 సంవత్సరంలో, భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (పూణే), హిందూ "మహాభారతం" సంకలనం మరియు ప్రచురణకు, అలాగే "నిజాం గెస్ట్ హౌస్" గా పిలువబడే అతిథికి 50,000 రూపాయలు అందించినట్లు పేర్కొన బడింది. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1967 ఫిబ్రవరి 24 న కింగ్ కోఠి ప్యాలెస్లో మరణించాడు. నిజాం అంత్యక్రియల ఘట్టం భారత చరిత్రలోనే అతి పెద్దదిగా, 10 మిలియన్ ప్రజలు నిజాం ఊరేగింపులో పాల్గొన్నట్లు భావించ బడుతున్నది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# తుక్కుగూడ సభకు భారీగా ఏర్పాట్లు

- నేటి ఎన్నికల సభకు హాజరవుతున్న అగ్రనేతలు
- అసెంబ్లీ తరహాలో చరిత్ర సృష్టించాలని రేవంత్ లక్ష్యం



**హైదరాబాద్:**అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని ఏ వేదిక నుంచి ప్రారంభించిందో.. అదే వేదిక నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్, బిజెపిలను తుంగలో తొక్కి తమ ప్రాబల్యం చాటుకోవడంతో పాటు, అత్యధిక పార్లమెంట్ సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. వివిధ పథకాలతో ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ శనివారం నాటి తుక్కుగూడ సభతో చరిత్ర సృష్టించాలని చూస్తోంది. జనజాతర సభ మోత మోగిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు ఢంకాబజాయించి చెబుతున్నారు. సభను విజయవంతం చేసేందుకు సిఎంతో సహా మంత్రులంతా రోజూ సందరి÷-శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం జరిగే సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే, వేణుగోపాల్ తదితరులు హాజరు కాబోతున్నారు. పార్టీ మేనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయబోతున్నారు. మరోవైపు తుక్కుగూడను సెంటిమెంట్‌గా భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుంచే ఎన్నికల సమరాన్ని ప్రారంభించి విజయం సాధించడంతో.. ఇప్పుడు ఈ జనజాతర సభతో చరిత్ర సృష్టించాలని అనుకుటున్నారు. మరోవైపు తుక్కుగూడ సభ తర్వాత కాంగ్రెస్ మరింత దూకుడుగా ముందుకెళ్తుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. టిక్కెట్ల కేటాయింపులో కొంత జాప్యం, ఒడిదుడుకులు, పోటీ చేసే అభ్యర్థులు లేకుండా పోవడం వంటి సమస్యలు ఉన్నా సత్తా చాటాలని సిఎం రేవంత్ రెడ్డి భావిసున్నారు. పిసిసి చీఫ్‌గా, తెలంగా సిఎంగా ఆయనకు ఇది తొలి పరీక్షగా చెప్పుకోవాలి. మొత్తంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ మేరకు ఏప్రిల్ 6వ తేదీ శనివారం నాడు హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో జనజాతర పేరుతో భారీ బహిరంగ నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సభకి అగ్రనేతలు హాజరకానుండటంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జనజాతర బహిరంగ సభ జరగనుంది. వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించడానికి ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే సభ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేనిఫెస్టో విడుదలతో పాటు దేశం మొత్తం జనజాతర సభ వైపు చూసేలా ఉంటుందన్నారు.

# హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలి

**కడప:** ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగనన్నను ఓడించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికే మళ్లీ వైకాపా టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంతకులను కాపాడుకునేందుకే సీఎం పదవిని జగన్ వాడుకుంటున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో బస్సు యాత్రను ఆమె ప్రారంభించారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. బస్సు యాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉన్నారని.. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారన్నారు. రుణమాఫీ, ఫీజు రీయిం బర్స్‌మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. ప్రత్యేకహోదా తీసుకొస్తానని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక భాజపాకు తాకట్టు పెట్టారని ఆక్షేపించారు. 'హోదా' వచ్చి ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి ఉండేవి. రాజధాని లేదు.. పోలవరం పూర్తికాలేదు.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలే దన్నారు. కడపలో స్టీల్ ఎ÷-లాంట్‌పై ఒక్క అడుగూ ముందుకు పడలేదని.. వైఎస్ఆర్ ఉండి ఉంటే అది పూర్తయ్యేదని చెప్పా రు. ప్రజల భవిష్యత్ బావుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారని షర్మిల అన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉండేవని చెప్పారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని... పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని విమర్శించారు. కడప స్టీల్ పై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉంటే అన్నీ పూర్తయ్యేవని చెప్పారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి నేను పోటీ చేయడానికి కారణం.. వివేకాను హత్య చేయించిన వారికే మళ్లీ ఎంపీ టికెట్ ఇవ్వడమేనని అన్నారు. హంతకులను కాపాడేందుకు అధికారాన్ని వాడుతున్నారు. ఇది దుర్మార్గం కాదా? హంతకులు చట్టసభలకు వెళ్లకూడదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. ఒక వైపు రాజశేఖర్‌రెడ్డి బిడ్డ.. మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాష్ ఉన్నారు. ధర్మం కోసం ఒకవైపు నేను.. మరోవైపు డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి. ఎవర్ని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించాలని షర్మిల అన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను ప్రజలంతా దీవించాలని వివేకా కుమార్తె సునీత కోరారు. తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. ఆమెను ఎంపీగా చేయాలనేది వివేకా చివరి కోరికని.. దాన్ని నెరవేర్చాలన్నారు. అవినాష్‌రెడ్డిని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహన్‌రావు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్, వైకాపా కోసం ఎంతో కష్టపడ్డానన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానని.. అలాంటి తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగ్జీవన్ రామ్ జయంతి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు, దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ గారి ఆశయాలకై పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉద్యమ నాయకులు మంచన్పల్లి సురేష్, పెద్ది అంజి, నర్సింలు, కౌన్సిలర్లు రామస్వామి, రాములు, రమణ నాయకులు పడిగళ్ల అశోక్, రామచందర్, విజయ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, వేణు, ఇస్మాయిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై డిప్యూటీ మేయర్ పాదయాత్ర

- పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత
- డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని 7వ డివిజన్ 190 సర్వేలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలపై పాదయాత్ర చేసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు సమస్యలను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకుని రాగ వారు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. అక్కడ పారిశుద్ధ్య నిర్వహణ లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులకు చెప్పి తొలగించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే మనందరం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ సూపర్వైజర్ సురేష్, శ్రీకర మాన్షన్ అపార్ట్మెంట్ సభ్యులు,స్థానిక కాలనీ వాసులు, కిష్టాఫర్ , నవీన్, శివ రావ్ , కేశవ రావ్, మహేష్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శప్రాయం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమర యోధుడు, సంఘసంస్కర్త, రాజకీయ వేత్తగా తన జీవితం మొత్తం దేశం కోసం అర్పించిన బాబు జగ్జీవన్ రాం అందరికీ ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కుంట వేణు, నల్ల ప్రసాద్ గౌడ్, నార్ల కంటి కుమార్, నల్ల వేణు, మాదిగ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్, బస్తివాసులు రమేష్, రాకేష్, బాలరాజ్, శ్రీకాంత్, సతీష్, బబ్లు, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** భారత మాజీ ఉపప్రధాని,బడుగు బలహీనర్గాల నాయకుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి రాజీవ్ గాంధీ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సాయి ముదిరాజ్ , మహేందర్ రెడ్డి,కమ్మేట కృష్ణ,అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు,16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తాండూర్ బిజెపి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు.

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మరోసారి ఆశీర్వదించండి

- దేశం ముందుకు సాగాలంటే మోడీ మరోసారి రావాలి
- బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** ప్రజలకు మాట ఇస్తే ఆ మాటను నిలుపుకునే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనన్నారు చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కోటపల్లి , బంట్వారం మండలాల్లో ఆయన శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మండలాల్లోని బంటారం మండలంలోని బొపునారం, తోర్మామిడి, రొంపల్లి, సల్బత్తాపూర్, ఎన్నారం, ఎనికేపల్లి, బుగ్గపూర్, అన్న సాగర్, గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అయోధ్యలో రామ మందిరం కట్టిస్తానని మాట ఇచ్చిన నరేంద్ర మోడీ ప్రజలందరు సహకారంతో ఆ మాట నిలుపుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి దర్శనం చేశారు. చేవెళ్ల నియోజకవర్గ బిడ్డగా గతంలో అవకాశం ఇచ్చిన ఐదు సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత కృషి చేశానని మా తాత తండ్రులు ఈ జిల్లాకు సుపరిచితులని అనునిత్యం వారు ప్రజా సంక్షేమం కోసమే పరితపించేవారని వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తూ మీ ముందుకు మరోసారి వచ్చానని స్థానికుడిని అయినటువంటి నాకే మరోసారి అవకాశం కల్పించాలని, అడ్రస్ లేని వారిని చేవెళ్ల నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలన్నారు, రామమందిరాన్ని కట్టిన ఘనత నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందని ఆయన తెలిపారు దేశము మొత్తం మరోసారి మోడీ పాలన కోసం ఎదురు చూస్తోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. పేద ప్రజలను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలకు స్కాంలు చేయడం తప్ప ప్రజల కోసం స్కీములు అమలు చేయడం తెలియదని ఎద్దేవా చేశారు. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గం నుంచి బిజెపికి అత్యధిక మెజార్టీ రావాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాధవి రెడ్డి, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు మహేష్, తాండూరు నియోజకవర్గం కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యువ నాయకులు విజయరాజు, బూత్ ఇన్చార్జీలు సురేష్, భాను, నరసింహులు, కొండ వీరారెడ్డి మండల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేకలు కాస్తున్న అవ్వకు గొడుగు అందజేశారు.

### రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీనీ ఓడించడమే

# జగ్జీవన్ రామ్‌కు మనమిచ్చే నివాళులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపిని ఓడించడమే బాబు జగ్జీవన్ రామ్ కు మనం ఇచ్చే ఘన నివాళులు అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి సందర్భంగా నేడు జగద్గిరిగుట్ట బుద్ధ విహార్లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించగా ఉమా మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం పూర్వం ఉన్న కుల అణిచివేత కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ సంస్థను స్థాపించి అంటరానితనాని రూపుమపాలని,అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించాలని కోరుతూ ఉద్యమాన్ని బాబు జగ్జీవన్ రామ్ పోరాడరని పేర్కొన్నారు. అనంతరం ఉద్యమంలో పాల్గొనందుకు బ్రిటిష్ ప్రభుత్వం జైలుకు కూడా పంపిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సందర్భాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేను మంత్రిగా కొనసాగుతున్నానని అది అంబేడ్కర్ వల్లే సాధ్యం అయిందన్నారు. నేడు బ్రాహ్మణ అధిపత్యంలో ఉన్న బీజేపీ దళితులు,బీసీ లు ఎదిగి రాజ్యాంగ పదవులు అనుభవిస్తుంటే భవిష్యతులో ఈ దేశాన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీలు స్వంతంగా పరిపాలించే స్థాయికి వస్తే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందనే కుట్రతో నేడు తెలివిగా రాజ్యాంగాన్ని మారుస్తాం అంటూ కొంతమంది తో ప్రచారం చెలిస్తుందని వాపోయారు. ఇప్పుడు బీసీ,ఎస్సీ,ఎస్టీ లు అనుభవిస్తున్న గౌరవం,మర్యాద అలాగే ఉండాలంటే కచ్చితంగా రానున్న ఎన్నికల్లో బీజేపీ ని ఓడగొట్టాల్సిందేనని అన్నారు. 80 శాతంగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ లకేమో 50 శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెపుతూ 5 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వెనుకాల బీజేపీ నాయకుల దుర్బుది తెలుస్తుందన్నారు. ధర్మం పేరుతో రాజకీయం చేస్తూ,అవినీతి పరుల వదిలేది అనుకుంటూ ప్రచారం చేస్తూ అదే అవినీతి పరులను చేర్చుకుంటు గురివింద గింజ సమేత చెపుతున్నారని కావున అబద్ధాల, కార్పొరేట్ వ్యాపారస్తుల బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టడానికి సీపీఐ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్,సీపీఐ సహాయ కార్యదర్శి దుర్గయ్య,కోశాధికారి సదానంద,జర్నలిస్ట్ నాయకులు వెంకట్,సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి, ఇమామ్, సామెల్,మల్లేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారులి

## నేటి తరాలకు బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ని బి జె ఆర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. పూలమాల అనంతరం సభాపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి వెన్నుముక లాంటిదని అలాంటి రాజ్యాంగానికి రూపకల్పన చేసిన వారిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని ప్రసాద్ కుమార్ అన్నారు. దేశంలో రాజకీయ స్వాతంత్రం ఉంటే సరిపోదని ప్రజలకు ఆర్థిక సామాజిక సమన్యాయ స్వాతంత్రం కావాలని జగ్జీవన్ రామ్ పోరాడి సాధించారని ఆయన అన్నారు. ఆయన పోరాట ఫలితంగానే రాజ్యాంగంలో పలు అంశాలను చేర్చడంతో నేడు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. బీహార్ రాష్ట్రంలో జన్మించిన జగ్జీవన్ రామ్ కేంద్రానికి మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత వ్యవసాయ మంత్రిగా ప్రజల మేలుకోరి దేశ చరిత్రలో గొప్ప వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. అయితే ప్రస్తుత తరం దేశం కోసం పోరాడిన మహనీయులను మరచి పోతుందన్నారు. విద్యార్థులకు మహనీయుల పేర్లు కూడా తెలియని పరిస్థితి నెలకొనడం చాలా విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మేయర్ దంపతులకు పలువురి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోళ్లను నీలా గోపాల్ రెడ్డిలు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగదీష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 12వ డివిజన్ ఆయా కాలనీ సీనియర్ నాయకులు,%ఖ% ఆయా డివిజన్ నాయకులు,యువ నాయకులు,ముఖ్య నాయకులు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి,రవీందర్ నాయక్,రాజీవ్ గృహకల్ప నాయకులు,ప్రగతి నగర్ నాయకులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.వి.ఎన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఎస్.వి.ఎన్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై వేడికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని ఆ తర్వాతే పాఠశాలలోని ఉపాధ్యాయులని పేర్కొన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో గురువులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేటి యాంత్రిక జీవితంలో తల్లిదండ్రులు పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని పిల్లలు సెల్ ఫోన్లలో కాలం గడపకుండా ఉండేందుకు తల్లిదండ్రులు పిల్లలతో కాస్త ముచ్చడిస్తూ గడిపినట్లయితే విద్యార్థులు అన్ని విషయాలను తల్లిదండ్రులతో పంచుకునే అవకాశం ఉంటుందని తద్వారా విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ పాఠశాలలో తాను విద్యను అభ్యసించిన చిన్ననాటి స్మృతులను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పాఠశాల చైర్ పర్సన్ పి. లక్ష్మీ సుభాషిణీ గారు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగాల కోసం

## ఉచిత స్పెషల్ ఫౌండేషన్ కోర్స్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** జిల్లా ఎస్.సి. నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రూప్స్ కొరకు ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని వికారాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ యన్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబడుతున్న వివిధ ఉద్యోగాల నియామక ప్రక్రియలో లో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా వికారాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో డిగ్రీ, మరియు పిజీ. కోర్సులు పూర్తి చేసిన 100 మంది ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్స్ కొరకు ఉచిత కోచింగ్ మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వబదుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ యన్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. కోచింగ్ ను నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కోచింగ్ సమయంలో వారికి హాస్టల్ వసతి, మరియు భోజన సదుపాయం తో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్ అందచేయబడును. ఏదేని పూర్తి వివరాలకు 7013200133 ఫోన్ నెంబర్ ని సంప్రదించగలరని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్సిల సమక్షంలో పార్టీలో చేరిక



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బీజేపీ కి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి పంపించారు. రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తన రాజీనామా లేఖలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి ల సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి కూన శ్రీశైలం గౌడ్ ని పార్టీలోకి ఆహ్వానించారు. కూన శ్రీశైలం గౌడ్ తో పాటు ఆయన సోదరుడు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్ లు కాంగ్రెస్ లో చేరారు. త్వరలోనే ఆయన అనుచరగణం, మిగతా బీజేపీ క్యాడర్ కాంగ్రెస్ లో చేరుతారని తెలిపారు. పార్టీలో చేరిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసం నుండి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావించి, ఆ అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. తాను 27 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, ఘర్ వాపసీ లో భాగంగా మళ్ళీ కాంగ్రెస్ లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ అభ్యర్థి సునతా మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తానని, మరోసారి మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి పరిశీలకులు శోభారాణి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నేతలు కోలన్ హన్మంత్ రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోత్స్నా శివారెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ స్పీకర్‌గా తెలంగాణ బిల్లు ఆమోదం

- వారిద్దరు చరిత్రలో నిలిచిపోతారు
- బంట్వారం జెడ్పీటీసీ సంతోషరాజు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లారం మల్లేశం అన్నారు. శుక్రవారం నాడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ లోక్ సభ స్పీకర్ గా ఉన్న సమయంలోనే తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. ఉడుతరల ఉద్యమం 60 ఏళ్ల కొట్లాట చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇది తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కుమార్తె మీరా కుమార్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్, మీరా కుమార్ లాంటి ఆదర్శ నేతలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

## దాహార్తి తీర్చుతున్న తోటకూరి ఫౌండేషన్

**-ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా**



**కారేపల్లి, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):**ప్రజల దాహార్తి తీర్చేందుకు తోటకూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గేటు కారేపల్లి, రేగులగూడెం, కారేపల్లి పంచాయతీ లలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య, సత్యవతి దంపతులు శుక్రవారం ప్రారంభించారు. సురక్షిత నీటిని ప్రజలకు ఉచితంగా అందజేయడానికి రూ 22 లక్షల వ్యయంతో ప్రత్యేకమైన షెడ్లలో వాటర్ ప్లాంట్ నిర్మించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య తెలిపారు. ఫౌండేషన్ ద్వారా మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, రైతుబంధు మాజీ మండల కన్వీనర్ హనుమకొండ రమేష్, మాజీ సర్పంచులు భూక్య కల్పన, ఈసం అరుణ భద్రం, మండెపూడి సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పై వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

**- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ఏప్రిల్05, ( నినాదం న్యూస్):**
ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో %షాఎజు% టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ని అన్నారు. ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందిని అన్నారు. ఖమ్మం కమీషనరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (06 ఏప్రిల్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 96 నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 26 మంది అమ్మాయిలు మరియు మహిళలు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది.మార్చ్ నెలలో 09 ఫిర్యాదులు రాగ 4 పెట్టీ కేసులు, 3 గురికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. అవగాహన కార్యక్రమాలు 35 నిర్వహించడం జరిగినది. గత కొన్ని రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మరియు పార్క్ వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 06 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినదిని తెలిపారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712659222 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

## జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది

**- రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేందర్ మోహన్**



**ఖమ్మం ఏప్రిల్05, ( నినాదం న్యూస్ ):**
జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం పాలేరు జలాశయంలో నీటి నిల్వను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ జలాలతో నేటి మధ్యాహ్నం వరకు పాలేరు జలాశయం నీటి స్థాయి 11 అడుగులకు చేరిందని, ఇప్పటి వరకు పాయింట్ 5 టి.ఎం.సీ నిరు విడుదల చేయడం జరిగిందన్నారు. మరో పాయింట్ 5 టి.ఎం.సి నీటి విడుదలకు సంప్రదింపులు జరిపి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్రాగునీటి అవసరాల మేరకు కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, మిషన్ భగీరథ సి.ఇ.శ్రీనివాస్, ఆర్డిఓ జి.గణేష్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఇ.ఇ.లు మంగళంపూడి వెంకటేశ్వర్లు, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, తహసీల్దార్ పాల్గొన్నారు

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు...!

**కొల్చారం ఏప్రిల్ 5( నినాదం న్యూస్):**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కుల్చారంలో ని శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో ఈ సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొల్చారం గ్రామానికి చెందిన ఆకుల సిద్ధిరాములు ఈ సత్యనారాయణ వ్రత సందర్భంగా శివాలయానికి గోవును దానం చేశారు. మరియు బొజ్జ మురళీధర్, శ్రీధర్, అనిల్ కుమార్ సోదరులు శివాలయానికి భూదానం చేశారు. ఆర్టీసీ సంగమేశ్వర్, బొజ్జ వెంకటేశం, ర్యాగల్ల ఆనంద్ పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను

# యువత ముందుకు తీసుకుని వెళ్లాలి

**- బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల్లో కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్ 5, ( నినాదం న్యూస్):**
మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం ంచించుకున్న ంజ్యంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి స్వరూప్ లేరనే వార్త బాధాకరం



**ఖమ్మం ఏప్రిల్05, ( నినాదం న్యూస్ ):**
తెలుగు భాషలో మొదటి టెలివిజన్ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరనే వార్త ప్రతి ఒక్కరిని కలిచి వేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన దూరదర్శన్ లో వార్తలు చదివే తీరు ప్రతి ఒక్కరి హృదయాలకు హత్తుకునేదన్నారు. దూరదర్శన్ పేరు చెప్పగానే ఆయన పేరే గుర్తొచ్చేదని, శాంతి స్వరూప్ చదివే వార్త బాధకరమైనదైన... సంతోషకరమైనదైన ఆయన హవా భావాల్లోనే తెలిసేదని పేర్కొన్నారు. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని తెలిపారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో గుండె పోటుకి గురై ఈరోజు (శుక్రవారం) తుదిశ్వాస విడిచారని తెలిసిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతని తెలియజేస్తున్నట్లు మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముగ్గురు ప్రాణాలను కాపాడిన పోలీసుల్ని అభినందించిన ఎస్పీ



**మణుగూరు ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్) :** హెూలీ పండగ సందర్భంగా మణుగూరులో యువకులు హెూలీ పండుగ చేసుకొని రామం జారం పంచాయతీ గోదావరి తీరంలో నది స్నానాలకు వెళ్లిన ముగ్గురు యువకులు నదిలో మునిగిపోతుండగా విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లు రక్షించిన సంఘటన మణుగూరు ప్రాంతంలో సంచలనం సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి హెూలీ రోజు యువకుల మధ్య మత్తులో రంగులు చల్లుకుంటూ గోదావరి స్నానాలకు వెళ్లి స్నానాలు చేస్తూ నది సుడిగుండంలో చిక్కుకోగా వారు రక్షించండి రక్షించండి అని కేకలు వేయడంతో. విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు కానిస్టేబుల్ సత్యనారాయణ వినయ్ అనే ఇద్దరు కానిస్టేబుళ్లు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి నదిలో మునిగిపోతున్న ముగ్గురు యువకులను కాపాడి సురక్షితంగా ఒడ్డికి తీసుకుని వచ్చారు. అనంతరం మణుగూరు పోలీస్ స్టేషన్ కు తరలించి వారి తల్లిదండ్రులకు యువకులను అప్పగించారు. ఈ సంఘటన మణుగూరులో సంచలనం సృష్టించింది దీనికి పోలీసులు అధికారులు అభినందనలు తెలియజేశారు. అలాగే మణుగూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డు కృష్ణ కానిస్టేబుల్ వీర 100 కి కాల్ చేసి నేను ఉరేసుకొని చనిపోతున్నానని కాల్ చేయటంతో. హుటా హుటిన బాధితుడు ఇంటికి వెళ్లి ఉరేసుకొని ప్రాణ అపాయ స్థితిలో ఉన్న యువకుడిని రక్షించి సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించిన ఇద్దరు పోలీస్ సిబ్బందిని మరల గోదావరిలో యువకు లను రక్షించిన ఇద్దరు కానిస్టేబు లను శుక్రవారం కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజ్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలు ప్రాణాలను కూడా కాపాడిన కానిస్టేబుల్ తీరు హర్షించదగ్గ విషయమని ఎస్పీ కొనియాడారు. శాంతి భద్రత లో పాటు ప్రజల మానప్రాణాలను కాపాడటంలో కూడా పోలీసులు తమదైన శైలిలో స్పందించి ఉంటే వారిని అభినందించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం లో చేరిన రోజే శాంతి భద్రతలు ప్రజల ప్రాణాలు రక్షిస్తామని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తూ ఉంటామని దానిలో భాగంగానే సిబ్బంది వ్యవహరించిన తీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో సైబర్ పోలీస్ స్టేషన్ ని ప్రారంభించామని ఈమధ్య సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వీటిని అదుపు చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని కూడా కేటాయించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ అనే ప్రతిపాదనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల సహాయ సహకారాలతో నేరాలు అదుపు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కార్యాలయం ఇన్స్పెక్టర్ నాగరాజు ఇల్లెందు సీఐ కరుణాకర్ మణుగూరు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన జాతరను విజయవంతం చేయండి




**ఖమ్మం ఏప్రిల్05, ( నినాదాలు న్యూస్ ):**
ఈ నెల 6 వ తారీఖున తుక్కగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ జన జాతరను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పీసీసీ ఇన్చార్జి శివ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హస్తం అగ్రనాయకత్వం అధ్యక్షతన తెలంగాణ గడ్డపై ప్రకటించే మేనిఫెస్టో దేశ దశ దిశను మార్చనుందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలను ప్రకటించ నుందని తెలిపారు.దేశంలో అందరూ ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర, జోడో న్యాయ యాత్ర చేసి కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించారాని అన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉపయోగించుకొని రాచరిక పాలన సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నిరంకుశ విధానానికి తుక్క గూడ సభ నుండే చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో కార్యకర్తలు తరలి తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గం పార్లమెంటరీ పీసీసీ ఇంచార్జ్ శివకుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ఖమ్మంకు ఎంతో ప్రాధాన్యత ఉందని అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన జిల్లా ఖమ్మం అని అందుకు ఖమ్మం జిల్లా వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. అదేవిధంగాదేశంలో బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను మంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిని గద్దె దించడానికి తెలంగాణ అసెంబ్లీలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేద్దాం అని అన్నారు. నిరుద్యోగ, శ్రామిక, మహిళా, కార్మిక, కర్షక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మ్యానిఫ్యాస్టో రూపొందించడం జరిగింది అని అన్నారు. ఖమ్మం జిల్లా నుండి అత్యధిక మంది తరలి వచ్చి జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదల అధ్యక్షుడు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సేల్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నగర గడ్డి కొప్పుల ఆనందరావు సీనియర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్,%అంబఱ% నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్, మహిళ నాయకురాలు కొత్తపల్లి పుష్ప డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

**ఖమ్మం, ఏప్రిల్ 5, ( నినాదం న్యూస్ ):**
సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు, గిరిజన మహిళలపై దుర్భాసలాడుతూ, విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, పోడు భూమి సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి విపరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని, నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం, పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని, అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు.

## లారీలకు లోడింగ్ పెంచాలని సింగరేణి జిఎంకి వినతి పత్రం సమర్పించిన సిపిఐ పార్టీ



**మణుగూరు ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్) :**
మణుగూరు సింగరేణి కాలరీస్ అనుబంధంగా పనిచేస్తున్న హెూల్ మైన్ ట్రాన్స్పోర్ట్ చెందిన లారీలకు లోడింగ్ పెంచాలని సింగరేణి జిఎం దుర్గం రామచంద్ర కు సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి అయోధ్య చారి శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రాంతంలో బొగ్గుబయలు అభివృద్ధి కోసం అనేకమంది భూములు ఆస్తులు ఇళ్లను కూడా త్యాగం చేసి సింగరేణి సంస్థ కోసం పాటుపడ్డారని అటువంటి వారికోసం సంస్థ సమస్త ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని ఆయన వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. అప్పట్లో సింగరేణి యాజమాన్యం భూములు నీళ్లు కోల్పోయిన వారికోసం లారీలు కొనుక్కొని బొగ్గు ట్రాన్స్పోర్ట్ కి పెట్టుకోవాలని సూచనలు సలహాలు కూడా ఇచ్చిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. కానీ వారి మాటలు నమ్మి కోల్ మైన్స్ సంబంధించిన ప్రైవేటు ఓనర్స్ లారీలు లోడింగ్ లేక రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుందని వినతిపత్రంలో వివరించారు. అటువంటి వారి కోసం సంస్థ సహాయ సహకారాలు అందించాలని అన్ని రకాలుగా వారిని ఆదుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఈ వినతి పత్రం ద్వారా వివరించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి బొగ్గు లోడింగ్ శాతాన్ని పెంచి వారిని ఆదుకోవాలని ఆయన వినతిపత్రం వారు వివరించారు. లారీలకు లోడింగ్ పనులను నమ్ము%ష్ట్ర%కుని సుమారు 2000 మంది కుటుంబాలు ఆధారపడి ఉన్నారని వారు భవిష్యత్తుని ఉంచుకొని లోడింగ్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో లారీ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళి ఓల్డ్ ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు రాంగోపాల్ సిపిఐ పట్టణ అధ్యక్షులు దుగ్గిరాల సుధాకర్ పాల్గొన్నారు.


## ముస్లింలకు గౌసుద్దీన్ అభయహస్తం

**-గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింకు తోఫా వితరణ**



**కారేపల్లి, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):**
కారేపల్లిలోని ముస్లింలకు బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ ఎస్‌కె గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు(తోఫా) అందజేశారు. రంజాన్ మాసంను పురష్కరించుకోని కారేపల్లిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు.
ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత ఎండీ.బాబు, ముస్లిం పెద్ద సాధిక్ అలీ లు మాట్లాడుతూ.. జీవితంలో ఎంత సంపాధించింది, ఎంత దాచింది ముఖ్యంకాదని, మంచి పనులు ఏమి చేశామనేదే మిగులుతాయన్నారు. అకలిని అర్ధం చేసుకోవటానికే భగవంతుడు ఉపవాస దీక్ష చేయాలని ప్రబోధించారన్నారు. అల్లా కరుణకు సహనం కావాలని, సహనంతోనే అల్లా ప్రసన్నం సాధ్యమన్నారు. గౌసుద్దీన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో గౌసుద్దీన్ ఇంటింటికి తిరిగి చేసిన సేవలు మరవలేని యన్నారు. ప్రతిసంవత్సరం రంజాన్ కు పేద ముస్లింలతో పాటు ఇతర పేదలకు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు నసీరుద్దీన్, ఖలీలుల్లాఖాన్, చాంద్ పాషా, ఖైరుద్దీన్, అఫ్జల్‌మియా, మున్వర్, సద్దాం, సోమందుల నాగరాజు పాల్గొన్నారు..

## వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :**
నల్గొండ జిల్లా మాల్ పరిధి యాచారం విలేజ్ లో డి. ఎన్ .ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రవీణ్ రెడ్డి, హిందుజ ల వివాహ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాది రెడ్డి రామాచారి వాసు లక్ష్మారెడ్డి గారు రచ్చ చక్రధర్ దూలప్ప మురళి కృష్ణ శ్రీనివాస్ భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు తీవ్రమైన వేడిగాలుల వల్ల వడదెబ్బకు గురికాకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేడిమి సంబంధ వ్యాధుల జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఇప్పుడే 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు బయటికి వెళ్ళినప్పుడు శరీరం ఎండ వేడిమి తగలకుండా టోపీ ధరించాలని శరీరం నుండి చెమట ఎక్కువగా పోవడం, వాంతులు, విరోచనాలు వంటివి సంభవిస్తే తక్షణమే ముందు జాగ్రత్త చర్యగా డాక్టర్ దగ్గరికి వెళ్లాలని సూచించారు.వెసవి కాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, అలాగే ద్రవపదార్థాలు వాడాలని, మాంసాహారం తీసుకోవద్దని, శాఖాహారం నీరు ఎక్కువగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలని చెప్పారు. ఉదయం సాయంత్రం, సమయాలలో మాత్రమే బయటికి వెళ్లాలని, బయటికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా ఎండ వేడిమి తగలకుండా పలుచనైన ,వదులుగా ఉండే వస్త్రాలు ధరించాలని, కూలీలు పని చేసే చోట కుండలద్వారా తాగు నీరు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఉపాధి హామీ పథకం కూలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేసే వారి కోసం తాగునీరు నీడ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోక సభ ఎన్నికలు మేలో నిర్వహిస్తున్నందున ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలు ఉష్ణోగ్రతల కారణంగా ఇబ్బందులు పడకుండా టెంట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు అందరూ వారి వారి పరిధిలోని సంక్షేమ హాస్టళ్లకు వెళ్లి పిల్లలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన తీసుకురావాలని ,అలాగే కళాశాలల్లో సైతం అవగాహన కల్పించాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీలలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వేడిగాలులకు గురికాకుండా తీసుకునే ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై అవగాహన తీసుకురావాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, తీవ్రమైన వేడిగాలుల వల్ల ఏలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని, ఎవరైనా వడదెబ్బకు గురైనట్లయితే తక్షణమే చికిత్స అందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో తాగునీటి ట్యాంకులు అన్నింటిని శుభ్రం చేసి పించాలని ఆదేశించారు .అంతేకాక మూగ జంతువుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, సంవత్సరం 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు సైతం ఉన్నాయని, ఇప్పటివరకు తీవ్రమైన వేడిగాలులకు సంబంధించి ముందు జాగ్రత్త చర్యలకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు .ప్రజలు ద్రవపదార్థలను ఎక్కువగా తీసుకోవాలని, కేవలం ఉదయం, సాయంత్రం మాత్రమే బయటికి వెళ్లాలని, ఇళ్ళలో తలుపులు తెరిచి ఉంచాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి ప్రథమ చికిత్సగా ఇచ్చేందుకుగాను ప్రతి ఆశ వర్కర్ దగ్గర 50, ఏ ఎన్ ఎం వద్ద 100, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో2000 ఓ ఆర్ ఎస్ పాకెట్లను సిద్ధంగా ఉంచడం జరిగిందని, ఇవే కాకుండా బస్టాండ్ , రైల్వే స్టేషన్ లలో సైతం ఓ అర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని, మండల స్థాయిలో తాహసిల్దార్ ఎస్సై,, వైద్య అదికారుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బకు గురికాకుండా చేయవలసిన పనులు, చేయకూడని పనుల అంశాలతో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ సంచాలకులు ద్వారా రూపొందించిన కరపత్రాన్ని, గోడ పత్రికలను ఆవిష్కరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,రాజకీయవేత్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బల్దియాలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధికారులు సిబ్బంది ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో సి ఎం హెచ్ ఓ ఇతర ఉన్నతాధికారులు మాట్లాడుతూ కమీషనర్ ఆదేశం మేరకు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్ బాబు జగ్జీవాన్ రామ్ దేశ తొలి కేబినెట్ మంత్రి వర్గం లో కార్మిక శాఖ మంత్రి గా నిరుపమాన సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ రమేష్, టి పి ఆర్ ఓ రాజేష్, ఈ ఈ సంజయ్ కుమార్, టిఎంసి రమేష్, జే ఏ సి అధ్యక్షులు గౌరీ శంకర్, సూపరిండెంట్ లు బాకం సంతోష్, ఆనంద్, జేఏసి ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, కార్యవర్గ సభ్యులు రాజరపు భాస్కర్, బోట్ల రమేష్, పుల్ల రమేష్, పాశం రవి, తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
భారతదేశం మాజీ ఉపాప్రధాని బాబు జాగ్జీవన్ రావు జయంతి సందర్భంగా తంగడపల్లి లో పురపాలక సిబ్బందికి పండ్లు పంపిణి చేశారు.తను దళితులకు చేసిన సేవలు స్మరించుకున్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల పోరాట యోధుడు, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్ధుడైన పరిపాలనాదక్షుడు, భారతదేశంలో అసాధారణ ప్రతిభావంతుడైన వ్యక్తి అతను మహెూన్నతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నాడు. భారతీయ రాజకీయాల్లో నిబద్ధత, అంకితభావం,భక్తితో అర్ధ శతాబ్దానికి పైగా సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడాడు. బాబూజీకి ఇంద్రాణి దేవితో జూన్, 1935లో వివాహం జరిగింది. వారికి జులై 17, 1938న కుమారుడు సురేష్ కుమార్,1945 మార్చి 31న కుమార్తె మీరా జన్మించారు. సురేశ్ కుమార్ మే 21, 1985న కన్నుమూశారు. అతని తల్లితండ్రులు పూర్తిగా గుండెలు బాదుకున్నారు. 5 ఏప్రిల్, 1908న ప్రస్తుతం బీహార్లోని భోజ్పూర్లోని షాహబాద్ జిల్లాలోని చాంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించిన జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ, జగ్జీవన్ రామ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. ఆలాంటి మహెూన్నత వ్యక్తి బాటలో అందరు నడవాలని ఇప్ప వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఊదరి యాదయ్య, గడ్డం రాజారత్నం, కొమ్ము యాదయ్య, అంతటి రాము గౌడ్, ఊదరి బాబురావు, ఊదరి వెంకటేష్, ఊదరి శంకర్ బాబు, ఊదరి సురేష్, ఊదరి మహేష్, ఉబ్బు లింగస్వామి, దాసరి నర్సింహ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జనజాతరకు నల్లగొండ నుంచి పదివేల మంది

- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల, మున్సిపల్ చైర్మన్ బుర్రి



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)
తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు మేరకు నల్లగొండ నియోజక వర్గం నుంచి పదివేల మందితో జన జాతరకు వెళ్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జన జాతర కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నల్గొండ నుంచి తుక్కుగూడకు కార్యకర్తల వాహనాలు బయలుదేరుతాయని తెలిపారు. పార్టీ శ్రేణులంతా జన జాతర బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వేసవిలో మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని సమావేశానికి హాజరయ్యే కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు,ఎంపిటీసీలు,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్



**కోదాడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**

దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు టి.ఏ జనార్ధన్ లుఅన్నారు. శుక్రవారం కోదాడ లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలి ఉప ప్రధానిగా దేశ పునర్నిర్మాణంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు జేవివి బాధ్యులు శ్రీనివాసరావు, మండలాల బాధ్యులు ఎం శ్రీనివాస్, పిచ్చయ్య, ఆంజనేయులు, మోతిలాల్, బాలరాజు, దస్తగిరి, బాబు, శివరామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పాండురంగ చారి,హర్షవర్ధన్, నంద, అక్షపతి, హమీద్ సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, మైసయ్య, వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ సంపదలో ఫణిగిరి మొదటి స్థానం

- ప్రపంచ పటంలో ఫణిగిరికి ప్రాధాన్యత
- అమరావతినీ మించిన బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో లభించింది



**తుంగతుర్తి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని పణిగిరి గ్రామంలోని ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రానికి ప్రపంచ దేశాలలోనే అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని రాష్ట్ర ఆర్కియాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ రాష్ట్ర ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హెూళీ కేరి అన్నారు.గురువారం ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 11న బౌద్ధ క్షేత్రంలో తవ్వకాలు మొదలుపెట్టారని బౌద్ధ మతం చారిత్రాత్మకను తెలుసుకునేందుకు తవ్వకాల్లో బయలు పడే ఆధారాలు ఉపయోగపడతాయని అన్నారు.మార్చి 29 రోజున తవ్వకాలలో 3730 వెండి నాణాలు బయటపడ్డాయని తెలిపారు. నాణేలపై ఒక వైపు ఏనుగు గుర్తు మరోవైపు ఉజ్జయిని గుర్తు ఉన్నట్లు అవి ఇక్ష్వాకుల కాలం కు చెందినవిగా ఆర్కియాలజీ శాస్త్రవేత్తలు గుర్తించినట్లు తెలిపారు. ఒక్కొక్క కాయలు బరువు 8 మిల్లి మైక్రాన్స్ పొడవు 2.3 దయా మీటర్స్ ఉన్నాయని తెలిపారు. ఇంత గొప్ప సంపద దేశంలో ఏ భౌద్ధ క్షేత్రంలో కూడా లభించలేదని ఆమె కొనియాడారు. ఫణిగిరి ఖ్యాతి ప్రపంచ దేశాలకు విస్తరిస్తుందని అన్నారు.అమరావతినీ మించిన బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో లభించడం గొప్ప విషయం అని అన్నారు.నేటితో దేశంలో బౌద్ధ సంపదలో ఫణిగిరి మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. ఫణిగిరి క్షేత్రంలో బయట పడిన సంపద నేటికీ అమెరికాలో ప్రదర్శనకు ఉంచబడిందని తెలిపారు. ఇంత గొప్ప బౌద్ధ సంపద కలిగిన ఫణిగిరి క్షేత్రం తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెబుతుందని అన్నారు.తవ్వకాల్లో తొమ్మిది రకాల వస్తువులు బయటపడ్డాయని అన్నారు.తవ్వకాలు కొనసాగించడం వల్ల ఇంకా అనేక విలువైన బౌద్ధ సంపద లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ తాసిల్దార్ బ్రహ్మయ్య తవ్వకాల డైరెక్టర్ సాగర్ మల్లు నాయక్ ఋషికేశి ఆర్కియాలజీ స్కాలర్ దివ్య సిబ్బంది వీరయ్య కార్తీక్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీట్ సాధించిన గిరిజన విద్యార్థి



**కోదాడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీర తండా కు చెందిన బానోత్ బాలాజీ సుశీల కుమారుడు భానోత్ పార్థు సీటు సాధించాడు. శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నాడు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఖమ్మం జిల్లా కూసుమంచి చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు రాయగా' ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటి నల్లగొండ జిల్లా చలకుర్తి కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పార్థును ప్రత్యేకంగా అభినందించారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అయన మాట్లాడుతూ .డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల్లో దళిత మేధావిగా ఉండి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని ఆయన స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం కూడా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సీ సీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్ , ఎంపీపీ పుట్టల సునీత కృపయా , డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు , కౌన్సిలర్స్ శేఖర్ రెడ్డి ,గంధం రామకృష్ణ, జావిద్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ముండ్లగిరి కాంతయ్య ,బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు బాలునాయక్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ ,ఉబ్బపల్లి కాశయ్య, వెంకటేశ్వర్లు బొంగరాల కిరణ్, కుక్కల సురేష్, బోప్పని నగేష్, దైద రవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి స్వరూప్ మృతి జర్నలిజానికి తీరని లోటు...

- ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు...



**కోదాడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
ప్రముఖ తెలుగు న్యూస్ యాంకర్, వ్యాఖ్యాత శాంతి స్వరూప్ మృతి జర్నలిజానికి తీరని లోటు అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు శుక్రవారం పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ప్రాప్టర్ లేని రోజుల్లో స్పష్టంగా వార్తలు చదివి శ్రోతలను ఆకట్టుకున్న గొప్ప వ్యక్తి శాంతి స్వరూప్ అన్నారు. స్పష్టమైన ఉచ్చారణతో వార్తలు చదువుతూ జర్నలిజానికి మార్గదర్శ కులుగా నిలిచారని ఆయన సేవలను స్మరించారు జర్నలిస్టులు శాంతి స్వరూప్ ఆశయాలను సాధించాలన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**మల్హర్ రావు, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి వేడుకలు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసరపు నరేష్ మాట్లాడుతూ అప్పట్లో ఉన్న జాతి కుల విపక్షాలు జగ్జీవన్ ని కూడా మానసిక శోభకు గురి చేశాయి. తాను చదువుకునే పాఠశాలలో దళితులు తాగిన నీరు తాగడానికికొందరు అగ్రకులాల విద్యార్థులు నిరాకరించడంతో ప్రధాన ఉపాధ్యాయులు దళితులకి వేరే నీటిని కుండను ఏర్పాటు చేయించారు.ఆ అవమానాన్ని తట్టుకోలేని జగ్జీవన్ పెట్టిన ప్రతి కుండను పగలగొట్టి తన వ్యతిరేకతను తెలియజేశారుపరిస్థితిని అర్థం చేసుకున్న ప్రధాన ఉపాధ్యాయులు అందరికీ కలిపి ఒకే కుండని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నారమళ్ళ రాజయ్య,కొలుగూరి సంపత్, ఇందారపు శీను, గడ్డం శశి, కే సారపు అరుణ్,ఇందారపు హేమంత్,జంగం అనిల్,చరణ్, రోజన్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు..



**పరకాల, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
నడికుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఎంపీడీవో. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి



**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను, కులాలను సమ న్యాయంతో చూస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో భారత ఉప ప్రధాని,దివంగత నేత బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలోనే అప్పటి లోక్ సభ స్పీకర్ మీరా కుమారిని నల్గొండకు తీసుకువచ్చి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని మర్రిగూడ బైపాస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయసాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు



**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక రాజీవ్ స్మారక భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ సామాజిక న్యాయమే ఊపిరిగా, అట్టడుగు అణగారిన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. స్వాతంత్ర సమర యోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షితతో అఖండ భారతానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు అని అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చిట్టంపల్లి శ్రీనివాసరావు, ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, మాజీ ఎంపిటిసి మల్కాపురం నరసింహ, రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి నల్ల నరసింహ,సీనియర్ నాయకులు చింతల సాయిలు,ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు ఊదరి నరసింహ,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ కుర్నాల వెంకటేశం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అంగోతు శ్రీనివాస్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, మసనం శ్రీనివాస్, బెడదం లింగస్వామి, తగరం నాగరాజు,కోడి కృష్ణ, కందగట్ల చరణ్, జొన్నగంటి మహేష్, ఊదరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

- **తాగునీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందలతో జూలకంటి నిరసన**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
సాగర్ నీటితో చెరువులు,కుంటలు నింపి తాగు నీటి సమస్య పరిష్కారించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామంలో సాగర్ ఎడమ కాలువ ద్వారా బిందెలతో నీటిని తెచ్చుకుంటున్న గిరిజన మహిళలతో కలిసి నిరసన తెలిపారు. ఇలాపురం చెరువు ఎండిపోవడంతో చెరువులో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోయాయని దాని ఫలితంగా సాగు, తాగు నీటి సమస్య తీవ్రంగా నెలకొందన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని వాపోయారు. ఐలాపురం గిరిజన ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా తాగునీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడవకాల్వ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు తాగునీటి కోసం నీటిని తీసుకెళ్తున్నారని అదేవిధంగా నల్గొండ జిల్లాలో తాగునీరు సమస్య పరిష్కరించేందుకు సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా చుట్టుపక్కల చెరువులు కుంటలు నింపాలన్నారు. ఎడమ కాలువ పరిధిలో ఉన్న లిస్టుల ద్వారా నీటిని చెరువుల కుంటలకు మళ్లించినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. దానివలన తాగునీటి ఎద్దడి నివారించవచ్చని చెప్పారు. భూగర్భ జలాలు పెరగటం వలన ప్రజల, పక్షులు, పశువుల దాహార్తి తీరుతుందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



దబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, పగిడోజు రామ్మూర్తి, నాగేశ్వర్ నాయక్, శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు, జగన్ నాయక్ బాణవత్ నాగమ్మ, సునీత, లక్ష్మీ, ఈరి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం కథనానికి కదిలిన కాంట్రాక్టర్..

- **రోడ్డు పనులు ప్రారంభం...**




**పరకాల, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
పరకాల మండలం నాగారం గ్రామంలో శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్డు ఎనిమిది నెలలు గడిచిన పనులు ఇంకా ప్రారంభం ఎందుకు కావడం లేదు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా అంటూ నినాదం దిన పత్రికలో ఇటీవల వచ్చిన కథనానికి సంబంధిత అధికార యంత్రాంగం ఒత్తిడితో కాంట్రాక్టర్ కదిలి పనులు ప్రారంభించారు . ఈ సందర్భంగా నాగారం గ్రామ ప్రజలు నినాదం దినపత్రిక ద్వారా రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి సమస్యలను పరిష్కరించే నినాదం దినపత్రిక యాజమాన్యానికి కథనం రాసిన రిపోర్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఆస్క్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్)ఆధ్వర్యంలో పాలెటెక్నిక్,టీఎస్ఆర్జెసి పోటీ పరిక్షలకు ఇస్తున్న ఉచిత శిక్షణను, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆస్క్ అధ్యక్షురాలు బల్లూరి స్నేహ దుర్గయ్య అన్నాయి. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని కోదాడ ఎమ్.ఎస్ కళాశాల లో ఆస్క్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. 2012 నుండి ఆస్క్ లో ఉచిత శిక్షణ పొంది ఎందరో విద్యార్థులు పాలిటెక్నిక్,టీఎస్ ఆర్జీసీ లు పూర్తి చేసి ఉన్నత స్థాయి కి ఎదిగారన్నారు వేలాది రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్ సెంటర్ లకు వెళ్ళ లేని పేదలకు ఆస్క్ ఉచితంగా ఇచ్చే శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. పేదరికం నుండి కష్ట పడి చదివి ఉన్నత విద్యలు పూర్తి చేసి శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన విషయ నిపుణులను ఆమె అభినందించారు. ఈ ఉచిత శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు మెటీరియల్ ఇతర ఖర్చు లకు కుడుముల స్వామి దాస్ కుమారుడు రవి 15 వేల రూపాయలు, కలకొండ వెంకటరత్నం 5000 రూపాయలు విరాళంగా అందజేశారు. నిర్వాహకులు మాతంగి ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేద మధ్య తరగతి పిల్లల భవిష్యత్ కోసం సమయాన్ని వెచ్చించి సంస్థకు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఎలమర్తి శౌరి,కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు,బొడ్డు హుస్సేన్,ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రమేష్,నందిపాటి సైదులు,జొన్నలగడ్డ ప్రసాద్,కిరణ్,దేవుడు,పెదమర్తి వెంకటేశ్వర్లు, అమరబోయిన గోపి, ఈ కిరణ్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 33 వ డివిజన్ సాకరాసి కుంటలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాదాసు రాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలదండవేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 05 న భోజ్పూర్ జిల్లా బీహార్ లో జన్మించారు. పేరొందిన స్వాతంత్ర సమరయోధులు, వెనుకబడిన వర్గాల నుండి వచ్చాడు. బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో వివిధ మంత్రిత్వ పదవులు నిర్వహించడమే కాకుండా 1935 సంవత్సరంలో పీడిత దళిత వర్గాల అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. 1977 కాంగ్రెస్ విడిచి జనతా పార్టీ కూటమిలో చేరారు. 1991లో



భారత తపాల శాఖ వారి ఫోటో ముద్రించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రాజేష్, జిలకర వీరస్వామి, ముత్తినేని శ్రీనివాస్ , శంకర్, మల్లికార్జున్, ఐలయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
ఎండాకాలం దృష్ట్యా జిల్లా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం గుండాలగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఓపెన్ వెల్ త్రాగునీరు అందించే సోర్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎండాకాలం దృష్ట్యా భూగర్భ జలాలు



అడుగంటిపోయిన నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక వాటర్ సోర్సుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేశారని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. రిపేరులో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు వెంటనే రిపేర్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్పందన, ఉపేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి




**కోదాడ, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
ఎన్ సి సి విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వి.వెంకటేశులు అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ, కుడ అనాథ ఆశ్రమంలో నిరుపేదలకు 25 వేల రూపాయల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. సంపాదించిన వాటిలో కొంతమేరకు అనాధలకు సహాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని అన్నారు. ఉన్నత విద్య ను అభ్యసిస్తున్న నేటి యువత సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం నిరుపేదలకు బ్రెడ్ ,పండ్లు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎల్.రాజేశ్వరి , ఎం.రాజేశ్వరి, మహేశ్వరి, రాము, శ్రీకాంత్, శ్రావ్య, ప్రతిభ ,చైతన్య ,కీర్తి, ప్రవళిక, దివ్య, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## హాసిని రెడ్డి నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ మేడ్చల్ లోని దేవరయంజల్ ఎం ఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి కుమార్తె అబ్బిడి హాసినిరెడ్డి నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమం, వారి కుమారుడు అబ్బిడి జశ్వంత్ రెడ్డి దోతి కట్టించే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



**పరకాల, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం పరిధిలో నివాసముంటున్న సుధమల్ల సారయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్నా మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ వారి పార్థివ దేహాన్ని సందర్శించి పొలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మాజీ సర్పంచి బుర్ర రాజమౌళి, నాయకులు బొచ్చు రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, రమేష్, రామ్మూర్తి, విక్రమ్, బొచ్చు జెమిని, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను సందర్శించిన ఎన్ఐఆర్డి ప్రొఫెసర్



**మల్హర్‌రావు, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండలంలోని నాచారం గ్రామపంచాయతీ పరిధిలోని క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టులో భాగంగా చెరువు పూడికతీత పనులను సందర్శించి కూలీలతో మాట్లాడుతూ ఎన్ఆర్ఎం వర్క్స్, వాటర్ వాటర్ హార్వెస్టింగ్, ఫారం ఫాండ్స్, ఎస్సీ,ఎస్టీ జాబ్ కార్డ్స్ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి అని, పేమెంట్స్ ఇన్ టైం లో పూర్తిచేయాలని అని, క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతనువివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్డి కోఆర్డినేటర్ రఘు, డిస్టిక్ కో ఆర్డినేటర్ నితిన్,నాగేంద్ర,ఏపీవో గిరి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్స్ రమేష్, శేఖర్, సీసీ వెంకట్, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్,మేట్స్, కూలీలు పాల్గొన్నారు..

# పరకాలలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు

**పరకాల, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం పరకాల మండల అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు బొచ్చు అనంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ పరకాల నడి కూడ మండలాధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. బుర్ర దేవేందర్ గౌడ్ లు హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఒక మారుమూల గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి దేశ ఉప ప్రధాని పదవిని అధిష్టించిన గొప్ప నాయకుడు గొప్ప సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధునిగా ఖ్యాతి చెంది అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడు, హక్కుల కోసం బిచ్చమెత్తకండి పోరాడి సాధించు కోండి అని భారత సమాజాన్ని మేల్కొల్పిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుడేల్లి సదన్ కుమార్, రాయపర్తి ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు పసుల రమేష్,బండి సదానందం, మార్క రఘుపతి, నల్లెల్ల అనిల్, బుర్ర రాజమౌళి అల్లం రఘునారాయణ, చెరుపెల్లి మొగిలి, బొచ్చు రవి, కొత్తపల్లి రవి, మడికొండ లలిత లక్కం వసంత



శంకర్, కొక్కిరాల తిరుపతిరావు ఏకు రవికుమార్, మాచబోయిన అజయ్, బొచ్చు జెమిని, ఆందాసి రాజయ్య బొచ్చు జితేందర్, ఒంటేరు సుమన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరి వేస్తే ఉరే అన్నది మీరు కాదా..?

- కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లా రూరల్ మండలం నగునూరు గ్రామంలో మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ నివాసంలో దీక్షా కార్యక్రమం చేపట్టారు. మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, పది సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి వరిస్తే ఉరే అని మొక్కజొన్న పంట వద్దని వడ్లు కొనం అంటూ పేజీలు పెట్టి రైతుల ఉసురు తీసుకున్న కెసిఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారు ఆనాడు రైతులకు బేడీలు వేసిన ఘటన రైతులు మరువలేదు తాలు తప్ప పేరుతో రైస్ మిల్లలతో కుమ్మక్కు అయ్యి వేలకోట్ల రూపాయలను దోచుకున్న మిమ్మల్ని రైతులు మర్చిపోలేదు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మల్లన్న సాగర్ కు నీళ్లను ఎత్తిపోసుకున్న కారణంగానే కరీంనగర్ రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి కరీంనగర్ రైతుల పుట్టగొట్టిన కేసీఆర్ ఎందుకు రైతులను పరామర్శించడానికి వస్తున్నాడు తెలంగాణ ప్రజానీకం గమనిస్తుంది అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలలో రైతులకు ఇచ్చిన యొక్క హామీ కూడా ఇంతవరకు అమలు కాలేదు వరి పొట్ట చేతికిచ్చిన తరుణంలో ఎండిపోతున్న పంటను చూసి రైతులు తీవ్ర ఆందోళన ఉన్నారు కనీసం వారికి బీమా కల్పించడంలో భరోసానివ్వడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వము చర్యలు తీసుకోవడం లేదు తెలంగాణ రైతాంగ పక్షాన బండి సంజయ్ అన్న దీక్ష చేపట్టిన తర్వాత కొంత చలనం వచ్చినట్లు అనిపిస్తుంది. ఇప్పుడైనా రైతందానికి మద్దతుగా ఒక ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్టాన్ని కౌలు రైతులకు 15 వేల రూపాయలను పంట సాయం కింద మీరు ఇస్తానన్న పదివేల రూపాయలను వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము ఇంకా తెలంగాణలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సాగునీరు అందక ఎండిపోతున్న పంటలకు నీరు అందించాలని రైతన్నలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలాగే పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు దీక్షా కార్యక్రమం చేశారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మాడిశెట్టి సంతోష్ కుమార్ కి నిమ్మరసం త్రాగించి దీక్షను విరమింపచేశారు. అనంతరం భారత స్వాతంత్ర ఉద్యమకారుడు మరియు రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రమణ రెడ్డి, తిరుపతి,నరేందర్, గోపాల్, కమలాకర్ రెడ్డి, దేవేందర్,పాశం తిరుపతి, సునీల్, యుస్టర్,రమేష్, రాజు, శ్రీకాంత్, వరి సంతోష్,శేఖర్ వినయ్ ఆంజనేయులు, హరికృష్ణ రెడ్డి, మోహన్ రెడ్డి, హరీష్, అప్రోజు,సంజయ్, వరి అజయ్, సచిన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దీక్షకు సంఘీభావంగా భూమయ్య, కనకయ్య,తిరుపతి రెడ్డి,సాయిల్, గణేష్, రైతులు సంఘీభావం తెలిపారు.

## పేదలకు సహకారం అందించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




**జగిత్యాల, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెలగాలని, పేదలకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. కలెక్టరేట్ లో ట్రేసా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్నామని, రంజాన్ ప్రాముఖ్యత ను కలెక్టర్ వివరించారు. పేదల ఆకలి తీర్చిందకు మన స్తోమత ప్రకారం సేవ చేయాలని అన్నారు. నిజాయితీగా జీవిస్తూ ఇతరులకు సహకారంతో అందించాలని అన్నారు. భగవంతుడు మనకు మంచి జీవితాన్ని ప్రసాదించారని, జన్మను సార్ధకం చేసుకోవాలని, తోటివారి పట్ల మంచిగా ఉంటూ, ఒక అధికారిగా సహాయం చేయాలని సూచించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం, సంస్కృతిని ఎప్పుడు పాటిస్తూ సోదర భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఎన్.శ్రీనివాస్, ట్రేసా అధ్యక్షులు వకీల్, టి ఎన్ జి ఓ అధ్యక్షుడు శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటా నికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నతానియల్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, డీఆర్డీఓ శ్రీధర్, కలెక్టరేటే ఏవో సుధాకర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని సివిల్ హాస్పిటల్ చౌరస్తాలోని విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం పల్లి బాబు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గారు, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, చెర్ల పద్మలతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్ ,కొరివి అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మంద మహేష్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కామరెడ్డి రామిరెడ్డి, రామిడి రాజిరెడ్డి, సముద్రాల అజయ్, బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్ , జీడి రమేష్ ,ముల్కల ప్రవీణ్, సిరాజ్ హుస్సేన్, పోరండ్ల రమేష్, నెల్లి నరేష్, కుర్ర పోచయ్య, రోళ్ళ సతీష్, కుంభాల రాజకుమార్, సిరికొండ శివప్రసాద్, హస్తపురం తిరుమల,కంపెల్లి కీర్తి కుమార్, ఎస్డి అజ్మత్, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**వెల్గటూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మాజీ ప్రజా ప్రతినిదులు,కుల సంఘాల నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని, సామాజిక సమానత్వం పై అలుపెరుగని పోరాటం చేశారని,దేశ రక్షణ మంత్రిగా విశిష్ట సేవలందించారని పలువురు కొనియాడారు.కార్యక్రమంలో మాదిగ మహా దండు కమిటీ చైర్మన్ రేగుంట నర్సయ్య,వెల్గటూర్ మాజీ సర్పంచ్ మురళి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి,బందెల ఉదయ్ గౌడ్,గంధ్ర శ్రీకాంత్ రావు,మెరుగు నరేష్ గౌడ్,గుమ్ముల వెంకటేష్,మెరుగు సుభాష్ గౌడ్,లకుమల్ల నారాయణ,రామిల్ల లక్ష్మణ్,చొప్పదండి సతీష్,కుశన పెల్లి దుర్గయ్య,చెన్న కుమారస్వామి,తాటి నాగరాజ,ఆల్క సుదర్శన్,మూగల రమేష్ ,మూగల నర్సయ్య ,బరిగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
భారత మాజీ తొలి ఉప ప్రధాని దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని ఘనంగా నిర్వహించిన జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్. బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని జడ్పిటిసి కార్యాలయంలో జెడ్పిటిసి శ్యామ్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీ 1908వ సంవత్సరంలో పుట్టిన స్వాతంత్ర సమయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. భారతదేశ తొలి ఉప ప్రధానిగా వ్యవహరించిన జగ్జీవన్ రామ్ 1935 వ సంవత్సరంలో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్లస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించాడు అని ఆయన అన్నారు. 1937లో బీహార్ రాష్ట్రం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడని ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వర్తించడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల శంకర్ నాయకులు పోడేటి అనిల్ అరవింద్ రవి మనోజ్ క్రాంతి తదితర నాయకుడు పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగ సభను విజయవంతం చేయండి




**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
తుక్కు గూడ సభ వేదికగా రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ను విడుదల చేయనున్న సందర్భంగా 10లక్షల మందితో రేపు తుక్కు గూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ లోక్ సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి సమన్వయకర్త సుప్రభాత రావు నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లీ ఖార్జున ఖర్గే, అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ గారు పాల్గొననున్న ఇట్టి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిని గెలిపించడం కోసం జిల్లా మంత్రులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మాణకొండూర్ ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా కరీంనగర్ నియోజక వర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నియోజక వర్గం నుండి 1000 మందిని తరలించడం కోసం బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకత్వంలో నగరం నుండి పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు రేపటి సభకు హాజరు కావడానికి కార్లు ఏర్పాటు చేయబడును. ఇట్టి సభ విజయవంతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయ పరుచుకొని, సభ లో మన నాయకులు చేయనున్న ప్రసంగాలను, అన్ని విషయాలను, పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెరవేసేందుకు కృషి చేయాలని పత్రికా ముఖంగా కోరినారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజు హుస్సేన్, కార్యదర్శి సిరికొండ శివప్రసాద్, నాయకులు కొట్టే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లపోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ..

**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ నల్ల పోచమ్మ ఆలయం నిర్మాణానికి భూమి దాత కీ!శే!గొట్టే గోవర్ధన్ కుమారుడు గొట్టే హర్షవర్ధన్ తండ్రి స్మారకార్థం ఒక గుంట భూమి విరాళంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమి దాత గొట్టే హర్షవర్ధన్ 16వ వార్డ్ కౌన్సిలర్ కూతాటి రాజయ్య దంపతులు, వార్డు సభ్యులు శ్రీరామ్ రాజబాబు, తిరుపతి శ్రీనివాస్, రాజబాబు, గండికోట సమ్మయ్య, రేవెల్లి సమ్మయ్య, యాదగిరి, రమేష్, రేవెల్లి.రాజేష్, మురళి, తిరుపతయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి



**కరీంనగర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
రైతులు ఎదుర్కొంటున్న పలురకాల సమస్యలతో పాటుగా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తానని చెప్పిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం రామక్రిష్ణకాలనీ లో బీజేపీ నాయకులు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేసారు.సరైన నీటి యాజమాన్యం లేక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు 2500 ఇస్తామని తప్పించుకుంటున్నదని ఆరోపించారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, సీనియర్ నాయకులు సానగొండ వాసు, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కోతి రాజు, రేగూరి సుగుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం రామక్రిష్ణకాలనీ లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఎడ్ల భూంరెడ్డి,పెందోట అనంతచారి,పిన్నింటి రాజిరెడ్డి, అనగోన శ్రీనివాస్ గౌడ్, మామిడి రాజు తదితరులు నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీజేపీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో రైతు దీక్ష




**జమ్మికుంట ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ10 వేలు పంట నష్టం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదన్నారు. వెంటనే పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని ఒక్కో ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదని కాబట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, కర్ర సంజీవరెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, లింగంపల్లి శంకర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, ఇటికల సరూప, తూడి రవిచందర్ రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివకుమార్, ఠాగూర్ రాకేష్, నిరుపారాణి పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పేరాల మానస

- ఒక్క అవకాశం ఇవ్వండి..
- పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా..
- సోషల్ మీడియా వేదికగా వినూత్న ప్రచారం

**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
పేరాల మానస ఇప్పుడు ఈ పేరు హుజరాబాద్ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ఈ అమ్మాయి గురించి చర్చ జరుగుతుంది ఇంజనీరింగ్ పూర్తి చేసి ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక నవ్వుతానంటూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నాను ఆశీర్వదించి ఆదరించండి అంటూ సోషల్ మీడియాలో తన ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తుంది. వివరాల్లోకి వెళితే సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పేరాల మానస చిన్నప్పటినుండి కష్టపడి చదివి అన్ని క్లాసుల్లో నూ ఫస్ట్ క్లాసులో పాస్ అవుతూ తన సత్తా చాటుతూ సాటి అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచింది. కష్టాలే తన ఆస్తులుగా మలుచుకొని జీవితంలో ఏదో సాధించాలనే సంకల్పంతో పట్టుదలతో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తాను తన కుటుంబానికి అండగా నిలబడి ఆ కుటుంబానికి అంతా తానై ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది. తన చిన్నతనంలోనే మానస ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని చనిపోవడంతో ఆ కుటుంబ భారం మొత్తం తన తల్లి మీద పడడంతో ఆ కష్టాలను కళ్లారా చూసిన తను భవిష్యత్తులో తన కష్టాలు మరి ఎవరికి రాకూడదని సంకల్పాన్ని దృఢంగా మనసులో పెట్టుకొని కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేసి ఒక కంపెనీలో పార్ట్ టైం జాబ్ చేస్తూ తన కుటుంబానికి అండగా ఉంటుంది. అయితే తన చుట్టూ ఉన్న సమస్యలు



ముఖ్యంగా నిరుద్యోగ సమస్య రైతుల సమస్యలపై ఏ రాజకీయ పార్టీ నాయకులైన గెలిచే వరకు మాట్లాడే మాటలు వేరు గెలిచిన తర్వాత చేసే పనులు వేరని ఈ సమస్యలకు పరిష్కారం కావాలంటే పార్లమెంటులో ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై మాట్లాడే గొంతుక కావాలనే సంకల్పంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రజలు రైతులు విద్యావేత్తలు పార్టీలకతీతంగా ఒక అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ఆమె సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారాన్ని చేస్తున్నారు. అందరు సహకరిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతానంటూ తాను ప్రచారంలో దూసుకెళ్తుంది.

# వేసవిలో వీచే వడగాలులు ప్రాణాంతకమా?





**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..**

ఏప్రిల్ నెల ప్రారంభంలోనే భానుడి భగభగలు మొదలయ్యాయి. దీంతో ఇప్పటికే వాతావరణ శాఖ కూడా హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. వేడిగాలుల కారణంగా ప్రతి యేట ఎంతోమంది ప్రజలు చనిపోతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు హీట్ వేవ్ కూడా ఒక ప్రధాన కారణం. 1998-2017 వరకు వేడి గాలుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 1,66,000 మందికి పైగా మరణించారని నివేదించింది. వాతావరణ మార్పుల కారణంగా ఎండదెబ్బ తగులుతుంది. %ఔనూ% 2020 నివేదిక ప్రకారం.. 2000 %--% 2016 మధ్య వడదెబ్బ కారణంగా ప్రభావితమైన వారి సంఖ్య సుమారు 125 మిలియన్లుగా పేర్కొంది. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు వేడిగాలుల కారణంగా మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందట. వడగాలులు అంటే ఏమిటి? అది ఏ విధంగా మరణానికి కారణం అవుతుంది? సాధారణంగా వాతావరణంలో ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే వేడి గాలులు వీయడం ప్రారంభిస్తాయి. దీనినే హీట్ వేవ్ లేదా వడగాలులు అంటారు. ఇటువంటి ఉష్ణోగ్రతలలో ఎవరైనా నిరంతరంగా బయట ఉంటే, వారికి హీట్ స్ట్రోక్ తగిలే ప్రమాదం ఉంది. దీంతో శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొందరు వ్యక్తులు తీవ్రమైన తలనొప్పితో పాటు మైకం కమ్మడం, వాంతులు చేసుకుంటారు. సాధారణంగా 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతల్లో మూడు నుంచి నాలుగు గంటలపాటు నిరంతరం ఉంటే ఎండ వేడిమి ప్రభావం శరీరంలో కనిపించడం ప్రారంభిస్తుంది. ఈ లక్షణాలకు సకాలంలో చికిత్స చేయకపోతే, హీట్ స్ట్రోక్ మరణానికి దారి తీస్తుంది.

హీట్ వేవ్

**ప్రాణాంతకమా?**

లేడీ హార్డింజ్ హాస్పిటల్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి డాక్టర్ ఎల్ హెచ్ ఘోటేకర్ ఏం చెబుతున్నారంటే.. వేడిగాలులు మరణానికి దారి తీస్తుంది. వేడి తరంగాల కారణంగా గుండె ఆగిపోతుంది. అధిక వేడి కారణంగా శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి శరీరం ఎక్కువ రక్తాన్ని పంప్ చేయాల్సి ఉంటుంది. దీంతో గుండె

బిపిని

నిర్వహించడానికి చాలా కష్టపడాలి. దీంతో గుండెపై ఒత్తిడి పడి గుండె కొట్టుకోవడం నిమిషానికి 100 దాటుతుంది. గుండె కొట్టుకోవడం ఆకస్మికంగా పెరగడం వల్ల గుండె ఆగిపోతుంది. ఇది మరణానికి కారణం కావచ్చు.

వడ దెబ్బ హీట్ వేవ్ కారణంగా మరణానికి రెండవ అతిపెద్ద కారణం హీట్ స్ట్రోక్. అధిక వేడి కారణంగా శరీర ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పెరగడం పారంభమవుతుంది. చెమట సరిగా బయటకు రాలేక శరీరం చల్లగా ఉండలేకపోతుంది. దీంతొ శరీర ఉష్ణోగ్రత 10 నుంచి 13 నిమిషాలలో 106 డిగ్రీల ఫారెన్ హీట్‌కి చేరుతుంది. ఫలితంగా హీట్ స్ట్రోక్ సంభవిస్తుంది. చాలా సందర్భాలలో వ్యక్తి మరణం కూడా సంభవిస్తుంది.

మూత్రపిండ వైఫల్యం

అధిక వేడి కారణంగా, అధిక చెమట ఏర్పడుతుంది. శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుందని డాక్టర్ ఘోటేకర్ అంటున్నారు. ఇలాంటి సమయంలో నీరు త్రాగకపోతే శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. దీని కారణంగా, మూత్రపిండాల పనితీరు దెబ్బతిని, ఫెయిల్ అవుతాయి.

ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

హీట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయంటే.. ఆకస్మికంగా తీవ్రమైన తలనొప్పి, అధిక చెమట, తల తిరగడం, కండరాల నొప్పి వంటి లక్షణాలు కన్పిస్తాయి. దీని నుంచి బయటపడాలంటే.. ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలి.



అవని

భార్యాభర్తలను

## వీడదీస్తున్న గురక..

-లేటెస్ట్ రిపోర్ట్‌లో షాకింగ్ విషయాలు..!



ఈరోజుల్లో చాలామందికి గురక రావడం కామన్ గా మారింది. వయస్సు పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. గురక కారణంగా ఓ జంట విడాకులు తీసుకునే స్థాయికి చేరుకుంది. ఇటీవల అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ సంచలన రిపోర్ట్ ను బయటపెట్టింది. కేవలం గురక కారణంగా అమెరికాలో జంటలు ఒకరి నుండి ఒకరు విడాకులు తీసుకుంటున్నారని, విడాకులకు గురక అనేది మూడవ అతిపెద్ద కారణంగా తేల్చి చెప్పారు. భారత్‌లోనూ గురక సమస్య పెరుగుతోంది. దేశంలో దాదాపు 20 శాతం మంది నిద్రిస్తున్నప్పుడు గురక పెడుతున్నారు. భారతదేశంలో విడాకులకు ఇది ఒక కారణం కానప్పటికీ, ఇది ఖచ్చితంగా భార్యాభర్తల మధ్య సంబంధాలలో మనస్పర్థలకు దారితీస్తోంది. గురక సమస్య ఎవరికైనా వస్తుందని ప్రొఫెసర్ డాక్టర్ జుగల్ కిషోర్ అంటున్నారు. వైద్య భాషలో దీనిని గురక అంటారు. గాఢ నిద్రలో నోటిలోని నాలుక, గొంతు కండరాలు సడలించడం మొదలైనప్పుడు గురక వస్తుంది. కొంతమందిలో, ఈ కాలంలో గొంతు కణజాలం శ్వాసకోశానికి ఆటంకం కలిగిస్తుంది. దీని కారణంగా ముక్కు, నోరు కంపించడం ప్రారంభమవుతుంది. దీంతో ఈ ధ్వని గురక రూపంలో బయటవస్తుంది. గురకకు అనేక కారణాలున్నాయి. వీటిలో ప్రముఖమైనది స్లీప్ అప్నియా సమస్య. స్లీప్ అప్నియా అనేది నిద్ర సంబంధిత రుగ్మత. ఇది కాకుండా, గురకకు మరో ప్రధాన కారణం సైనస్. గురక సమస్యను సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని డాక్టర్ కిషోర్ అంటున్నారు. ఇది చికిత్స అవసరమయ్యే ఆరోగ్య పరిస్థితి. జీవనశైలిలో కొన్ని మార్పుల ద్వారా దీని చికిత్స సులభంగా చేయవచ్చు. అయితే దీనికి ముందు, వ్యక్తి గురక సమస్యను ఒక వ్యాధిగా పరిగణించి చికిత్స పొందడం ముఖ్యం. డాక్టర్లు మెడికల్ హిస్టరీని అడిగి కొన్ని పరీక్షలు చేస్తారు. దీని ద్వారా మీ శ్వాసకోశం ఎందుకు అడ్డుపడుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయబడుతుంది. రినైటిస్ లేదా సైనసైటిస్, వాపు టాన్సిల్స్ వంటి ఏదైనా సమస్య ఉందా అని డాక్టర్ పరీక్షిస్తారు. ఇక నిద్రవేళకు ముందు బరువు తగ్గడం, ధూమపానం మానేయడం లేదా ఆల్కహాల్ తాగడం మానేయమని డాక్టర్ మీకు సలహా ఇస్తారు. గొంతు నుండి కొన్ని కణజాలాలను తగ్గించడం ద్వారా గురక సమస్య తగ్గుతుంది.

మార్కెట్

విదేశాల్లో ఉన్నా

## స్వదేశంలో అకౌంట్ తీసుకోవచ్చా..?




ప్రస్తుత రోజుల్లో విదేశాలకు వెళ్లి స్థిరపడడం సర్వ సాధారణంగా మారింది. అయితే స్వదేశానికి రావాలనుకునే వారితో పాటు తన కుటుంబ సభ్యులకు సాయం చేయడానికి ఎన్ఆర్ఐలు బ్యాంకు ఖాతాలను తెరవాలని కోరుకుంటూ ఉంటారు. ప్రవాస భారతీయులకు ఎన్ఆర్ఐ బ్యాంక్ ఖాతాలు వారి ఆర్థిక నిర్వహణ, ఖర్చుల విషయంలో సరైన పరిష్కారంగా ఉంటుంది. భారతదేశంలో ఒక ఎన్ఆర్ఐ సేవింగ్స్ ఖాతాను సృష్టించడం వల్ల మీరు భారతీయ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా భారతదేశంలోని మీ కుటుంబ ఆర్థిక అవసరాలను తీర్చగలుగుతారు. సేవింగ్స్ ఖాతాలు రెండు రకాలుగా ఉంటాయి. నాన్-రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్ఆర్ఓ), నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ (ఎన్ఆర్ఈ) ఖాతాలుగా వర్గీకరించారు. ఎన్ఆర్ఓ ఖాతా రియల్ ఎస్టేట్ అమ్మకాలు, అద్దె, నివాస అద్దె పెట్టుబడులు మొదలైన వాటి నుండి పన్ను రహిత దేశీయ ఆదాయాన్ని కలిగి ఉంటుంది. అయితే ఎన్ఆర్ఈ ఖాతా భారతదేశం వెలుపల పొందిన మీ అంతర్జాతీయ ఆదాయాన్ని కలిగి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఐ ఖాతాల గురించి వివరాలను తెలుసుకుందాం.

**ఎన్ఆర్ఐ ఖాతాను సృష్టించడానికి అవసరమైన పత్రాలు**

ప్రస్తుత పాస్‌పోర్ట్ కాపీ.

శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) కాపీ లేదా పాన్ అందుబాటులో లేని సందర్భంలో ఫారం-60 సమర్పించాలి. ప్రస్తుత వర్క్ పర్మిట్, వీసా లేదా ఓవర్సీస్ రెసిడెంట్ కార్డ్ కాపీ. పత్రానికి సంబంధించిన చిరునామా తప్పనిసరిగా అప్లికేషన్‌లో అందించిన చిరునామాతో సరిపోలాలి. ఒక ఎన్ఆర్ఐ ఖాతాను సృష్టించడానికి అవసరమైన డాక్యుమెంటేషన్‌తో పాటు మీరు మీ వ్యక్తిగత ఖాతా నుంచి ఒక చిత్రాన్ని, ప్రారంభ చెల్లింపు చెక్కు/డ్రాఫ్ట్‌ని అదనంగా పంపాలి. విదేశాల్లోని శాఖలు, భారతీయ రిజిస్ట్రేషన్‌తో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల అధీకృత ప్రతినిధుల పత్రాలు అవసరమవుతాయి. దేశంలోని భారతీయ రాయబార కార్యాలయం/జనరల్ కాన్సులేట్, నివాసి కాని క్లయింట్ నివసించేవారు.

**ఎన్ఆర్ఐ ఖాతా ప్రయోజనాలు**

ఎన్ఆర్ఐ ఖాతాలు రెసిడెంట్ ఇండియన్‌తో సంయుక్తంగా తెరవబడతాయి. కానీ మాజీ లేదా సర్వైవర్ ప్రాతిపదికన మాత్రమే. ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ ఖాతాల్లో కరెన్సీ భారతీయ రూపాయల్లో ఉంటుంది. ఎన్ఆర్ఈ ఖాతాల్లో అసలు మొత్తం మరియు సంపాదించిన వడ్డీ రెండింటినీ పూర్తిగా స్వదేశానికి పంపవచ్చు. వర్తించే పన్నులు చెల్లించిన తర్వాత ఎన్ఆర్ఓ ఖాతా నుంచి ఎన్ఆర్ఈ ఖాతాకు డబ్బును బదిలీ చేయవచ్చు. ఎన్ఆర్ఈ ఖాతాలపై వచ్చే వడ్డీకి భారతదేశంలో పన్ను విధించరు. ఎన్ఆర్ఐ ఖాతాను తెరవడానికి మీరు కేవైసీ విధానాన్ని పూర్తి చేయాలి. ఎన్ఆర్ఐ ఖాతా ప్రారంభ ఫారమ్ వంటి నిర్దిష్ట పత్రాలను తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలి. ఇవి బ్యాంకు నుంచి బ్యాంకుకు కొంత తేడా ఉండవచ్చు. అయితే మీరు అధికారిక బ్యాంక్ వెబ్‌సైట్‌లలో ఎన్ఆర్ఐ ఖాతా తెరిచే ఫారమ్‌కు సంబంధించి పీడీఎఫ్‌ను పొందవచ్చు.

## ఆ మారుతీ కార్లపై తగ్గింపుల జాతర

ఏకంగా రూ.1.50 లక్షల వరకూ ఆఫర్




మారుతి సుజుకి బాలెనో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌పై రూ. 35,000 నగదు తగ్గింపు, రూ. 15,000 ఎక్స్ఛేంజ్ బోనస్, పెట్రోల్ ట్రిమ్‌లపై రూ. 3,000 కార్పొరేట్ తగ్గింపు లభిస్తుంది. మరోవైపు సీఎన్‌జీ ఎంపికలు, అదే ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ డిస్కౌంట్లను పొందుతాయి. కానీ నగదు తగ్గింపులు రూ. 15,000కి పరిమితం చేశారు. మారుతి సుజుకి ఫ్రాంక్స్ కస్టమర్లు ఫ్రాంక్స్‌కు సంబంధించిన టర్బో-పెట్రోల్ వేరియంట్‌లపై రూ. 68,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ప్రయోజనాలలో రూ. 15,000 నగదు తగ్గింపు, రూ. 30,000 విలువైన వెలాసిటీ ఎడిషన్ యాక్సెసరీ కిట్ రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 13,000 కార్పొరేట్ ప్రయోజనాలు ఉన్నాయి. అయినప్పటికీ సాధారణ పెట్రోల్, సీఎన్‌జీ వేరియంట్‌లు వరుసగా రూ. 20,000, రూ. 10,000 వరకూ ప్రయోజనాలను పొందవచ్చు. గ్రాండ్ విటారా మైల్డ్ హైబ్రిడ్ కస్టమర్‌లు రూ. 25,000 నగదు తగ్గింపు, రూ. 30,000 ఎక్స్ఛేంజ్ బోనస్ మరియు రూ. 3,000 వరకు కార్పొరేట్ ఆఫర్‌లతో కూడిన రూ.58,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు. మరోవైపు, గ్రాండ్ విటారాకు సంబంధించిన బలమైన హైబ్రిడ్ వేరియంట్‌లపై ఆసక్తి ఉన్నవారు రూ. 84,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు. ఇందులో రూ. 30,000 నగదు తగ్గింపు, రూ. 50,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 4,000 కార్పొరేట్ తగ్గింపు ఉన్నాయి. మారుతి సుజుకి ఇగ్నిస్ మోడల్‌పై రూ. 58,000 వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ. 40,000 ముందస్తు నగదు తగ్గింపు, రూ. 15,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 3,000 కార్పొరేట్ తగ్గింపు ఉన్నాయి. ఆటోమేటిక్, మాన్యువల్ వేరియంట్‌లను ఎంచుకునే కస్టమర్‌లు ఈ తగ్గింపుల నుంచి ప్రయోజనం పొందవచ్చు. మారుతి సుజుకి సియాజ్ మోడల్‌పై కంపెనీ రూ. 53,000 వరకు ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ఇందులో స్టిక్కర్ ధరపై రూ. 25,000 తగ్గింపు, రూ. 25,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 3,000 కార్పొరేట్ తగ్గింపు ఉన్నాయి.

## ప్రపంచ సంపన్నుల జాబితాలో తొలిసారిగా మైసూరు వ్యాపారవేత్త

ఫోర్బ్స్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో మైసూర్‌లోని కేన్స్ టెక్నాలజీ ఇండియా ఎండీ, వ్యవస్థాపకుడు రమేష్ కున్హికన్నన్ చేరారు. 2024 సంవత్సరానికి ఫోర్బ్స్ సూచీలో మొదటిసారిగా చేర్చబడిన 25 మంది భారతీయ బిలియనీర్లలో రమేష్ కూడా ఒకరు. అతను జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్, అంబానీ, అదానీ మొదలైన దిగ్గజాల ర్యాంక్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఫోర్బ్స్ ప్రకారం, రమేష్ కున్హికన్నన్ నికర విలువ 1.2 బిలియన్ డాలర్లు. అంటే దాదాపు రూ.10,000 కోట్ల విలువైన అత్యంత సంపన్నులు వీరే.

**రమేష్ కున్హికన్నన్ బిలియనీర్ కావడానికి చంద్రయాన్ కారణం?**



2023లో భారతదేశం చంద్రయాన్-3 ప్రాజెక్ట్ విజయవంతమైంది. చంద్రుని దక్షిణ ధ్రువంపై అంతరిక్ష నౌకను ల్యాండ్ చేసిన మొదటి దేశంగా భారత్ నిలిచింది. ఈ మూడవ చంద్ర మిషన్‌ను ఇస్రో చేపట్టినప్పటికీ చాలా కంపెనీలు సహకరించాయి. అందులో కెనాస్ టెక్నాలజీ చాలా ముఖ్యమైనది. చంద్రయాన్ ల్యాండర్, రోవర్‌లకు పవర్ సిస్టమ్స్ అందించింది రమేష్ కంపెనీ. చంద్రయాన్ విజయవంతం కావడంతో సహా ప్రాజెక్టుకు సహకరించిన వివిధ సంస్థలు చాలా దృష్టిని ఆకర్షించాయి. స్టాక్ మార్కెట్‌లో జాబితా చేయబడిన కెనాస్ టెక్నాలజీస్ నవంబర్ 2022 నెలలో షేరు ధర రూ.745. చంద్రయాన్-3 విజయవంతమైన తర్వాత, దాని షేర్లకు డిమాండ్ పెరగడం ప్రారంభమైంది. ఆగస్టు 2023లో రూ. 1,719 ఉన్న దీని షేరు ధర ఏప్రిల్ 2024లో రూ. 2,800 మైలురాయిని దాటింది. కెనాస్ టెక్నాలజీస్ మార్కెట్ విలువ రూ.17,000 కోట్లు. ఈ కంపెనీలో రమేష్ కున్హకన్నన్ వ్యక్తిగతంగా 64% వాటా. దీని ఆధారంగా అతని ఆస్తి విలువ 1 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. Canas Techno logi es India 36 సంవత్సరాలుగా ఒక సంస్థగా ఉంది. ఇది ఎలక్ట్రానిక్ సిస్టమ్, డిజైన్ సేవలను అందిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, రైల్వే సిగ్నల్ మొదలైన వాటి ఎలక్ట్రానిక్ నియంత్రణ కోసం Canus Technologies ఉత్పత్తులు ఉపయోగించబడతాయి. దీని మార్కెట్ ఆటోమొబైల్, ఏరోస్పేస్, మెడికల్, డిఫెన్స్ రంగాలలో ఉంది.

కొత్త పన్ను విధానంలోనూ

## మినహాయింపులు ఉన్నాయి




కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రవేశించాం. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఆర్థిక లావాదేవీల పరంగా కొన్ని మార్పులు చోటుచేసు కున్నాయి. కొన్ని కొత్త మార్గదర్శకాలు కూడా వచ్చాయి. వాటిల్లో ఒకటి కొత్త ఆదాయ పన్ను విధానం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల మధ్యంతర బడ్జెట్ సెషన్‌లో కొత్త పన్ను విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమైంది. దీనిలో పన్ను స్లాబ్‌లతో పాటు రాయితీలకు సంబంధించిన పన్ను రేట్లు కూడా మారాయి. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు) సహా పన్ను చెల్లింపుదారులందరికీ కొత్త పన్ను విధానం వర్తిస్తుంది. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారుల్లో కొంత గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలోకి మారడం వల్ల పన్ను మినహాయింపులు ఉండవేమో అని ఆందోళన చెందుతున్నారు. ఇది నిజమేనా? కొత్త పన్ను విధానంలోకి మారడం వల్ల ప్రయోజనం ఉండదా? పన్ను ఆదా చేసుకునే వెసులుబాటు ఉండదా? పూర్తి వివరాలు తెలుసుకుందాం..

**కొత్త పన్నుల విధానంలో కూడా మినహాయింపులు..**

కొత్త పన్ను విధానంలోకి మారడం వల్ల ప్రయోజనం ఉంటుందా లేదా అనే సందిగ్ధంలో పలువురు పన్ను చెల్లింపుదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే, కొత్త పన్ను విధానం కూడా పలు ప్రయోజనాలను కలిగి ఉందని నిపుణులు చెబుతున్నారు. దానిని ఎంచుకోవడం ద్వారా పన్ను మినహాయింపులను పొందొచ్చని వివరిస్తున్నారు. ఈ తగ్గింపుల వల్ల పన్ను చెల్లింపుదారులకు లక్షలాది రూపాయలు ఆదా అవుతుందంటున్నారు. కొత్త పన్ను విధానంలో అటువంటి పన్ను మినహాయింపులలో కొన్నింటిని చూద్దాం. కొత్త విధానం ప్రకారం, వికలాంగుల వర్గంలోకి వచ్చే పన్ను చెల్లింపుదారులు ప్రత్యేక మినహాయింపు తీసుకోవచ్చు. అటువంటి పన్ను చెల్లింపుదారులు ఏదైనా రవాణా భత్యాన్ని పొందినట్లయితే, వారు దానిపై ఆదాయపు పన్ను మినహాయింపును పొందవచ్చు. ఇది ప్రైవేట్, ప్రభుత్వ రంగ ఉద్యోగులకు వర్తిస్తుంది. అంతే కాకుండా, ఏదైనా కంపెనీ ఖర్చుతో బదిలీ అయిన లేదా పర్యటనకు వెళ్లిన ఉద్యోగులు ఆదాయపు పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేయవచ్చు. అదనంగా, కంపెనీ తన ఉద్యోగులకు అందించే అలవెన్సులు మరియు సౌకర్య చార్జీలను పన్ను చెల్లింపుదారు క్లెయిమ్ చేయవచ్చు. కొత్త పన్ను విధానంలో, ఆదాయపు పన్ను సెక్షన్ 10 (10సీ) కింద గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ మొత్తంపై ఆదాయపు పన్ను విధించబడదు. పాత పాలనలో గృహ రుణాలపై పన్ను మినహాయింపు అందుబాటులో ఉన్నప్పటికీ, ఇప్పుడు సెక్షన్ 24తో, మినహాయింపు పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని నిబంధనలు, షరతులు ఉన్నాయి. ఇది కాకుండా, కొత్త విధానంలో ఏదైనా ఒక ఆర్థిక సంవత్సరంలో అందుకున్న బహుమతులపై పన్ను చెల్లింపుదారులకు ఆశ్చర్యకరమైన మినహాయింపును కూడా అందిస్తుంది. అయితే, దీనికి రూ. 50,000 వరకు నిర్ణీత మొత్తం అవసరం. కుటుంబ పెన్షన్ ద్వారా సంపాదించే పన్ను చెల్లింపుదారులకు అలాంటి మరో మినహాయింపు ఉంది.

# మహనీయుల ఆశయ సాధనలో ముందుంటాం..

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయ సాధనలో బీఆర్ఎస్ పార్టీతో పాటు తాము ముందుంటామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తి,త్యాగం,చరిత్రను ప్రజలు అర్థం చేసుకుంటున్నారే కానీ ఎదిగిన నాయకులు మాత్రం అర్థం చేసుకోవడం లేదన్నారు. మంథని నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గ నాయకుడికి వత్తాసు పలుకుతూ బానిసలుగా మిగిలిపోతున్నారని, అలాంటి వారి విముక్తి కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం తన పోరాటం కొనసాగుతుందన్నారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఒకే సిద్దంతంతో ముందుకు సాగుతుందని, ఆనాడు అంబేద్కర్ అవమానించిన కాంగ్రెస్ పాలకులు దళితులను వాడుకుని అందలం ఎక్కుతున్నారని ఆయన వివరించారు. ఓట్ల కోసం ఎస్సీ, బీసీలను వాడుకుంటున్నారని, గత ఏడాది మహనీయుల మాసోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఉత్సవ కమిటీ వేసుకుని జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా టెంట్ వేసి తామే ఉత్సవాలు జరుపుకుంటామని గలాటా సృష్టించారని, మరి ఈనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు ఇక్కడ టెంట్ వేసి జయంతి ఎందుకు జరిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం గత ఏడాది ఎన్నికల సమయం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఆదేశాల మేరకు దళిత నాయకులు కమిటి వేసి హంగామా చేశారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ పదవి నుంచి కుమార్‌ను తొలగిస్తే రాజోయే రోజుల్లో కుమార్‌ను అత్యుత్తమ స్థాయిలో ఉండేలా బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బాబు జగ్జీవన్‌రాం బ్రాహ్మణ సామాజికవర్గం, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా ఉప ప్రధానిగా అనేక సంస్కరణలు, రిజర్వేషన్‌ల, సేవలు చేశారని, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడిగా గుర్తించే తాము ఇక్కడ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేవలం తండ్రి జయంతి ఉత్సవాలు అధికారంగా నిర్వహించాలని కోరుతున్న నాయకులు మహనీయుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు ఎన్నికల సమయంలో జగ్జీవన్ జయంతిని ఎలా వాడుకున్నారో దళితులను ఎలా మభ్యపెట్టారో అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ వేణుగోపాలస్వామి ధ్వజ స్థంభ ప్రతిష్టాపన



**రామగిరి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో శుక్రవారం700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు ధ్వజస్తంభ పున ప్రతిష్టాపన కార్యక్రమం వేణు ఆచార్యుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం వలన గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. వందల సంవత్సరాలకు ఒకసారి జరిగే ద్వాజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్టు గ్రామ ప్రజలు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, ఎంపీటీసీ కొట్టే సందీప్ , చెల్పురి ఓదెలు,మేకల మారుతి,బుస మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాట్నప ల్లి గ్రామ వాసి తెలుకుంట్ల హన్సిక కుటుంబ ఆర్థి క పరిస్థితి తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రవణ్ కు మార్ కుటుంబ సభ్యులకు పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు.అనంతరం వారి కుటుంబా నికి క్వింటాల్ బియ్యంవితరణచేసి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడం మానవ ధ ర్మం అని యువత వృధా ఖర్చులు పక్కన బెట్టి ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాలు పంచుకోవా లని పిలుపు ఇచ్చారు. వీరి ఆర్థిక పరిస్థితి గురిం చి సమాచారం ఇచ్చిన తాళ్ళపల్లి అగయ్య ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మనోజ్ గౌడ్ ని కూడా ఎస్ఐ నీప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మనోజ్ గౌడ్,ఆటోయూనియన్ సభ్యులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన వేదప్రకాష్

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,నిజామాబాద్ ఎమ్మెల్సి బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ ను నేతకాని మహర్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండగుర్ల వేదప్రకాష్ నేత శు క్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయనతో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల విషయాలను సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.

# మహనీయుల చరిత్రను తెలుసుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకు వెళ్లాలని, వారి చరిత్ర ను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయులు దేశం కోసం చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడన్నారు. సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపారని కొనియాడారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారన్నారు. మహిళలు చదివితే



కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగులేశ్వర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, డి.పి. ఓ. ఆశాలత, మత్స్య శాఖ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు వేయండి

- జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారం రోజున సిర్పూర్( యు )పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల సమస్యత్మక మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన దేవుడుపల్లి, బాబ్జిపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మావోయిస్టు ప్రాబల్యం ఉన్నందున ఓటు వేయడానికి ఎవరు కూడా భయపడవద్దని తెలిపారు. నిర్భయంగా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. మీ అందరికీ పోలీసు బలగాలు తోడుంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం తమ పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలలో ఎన్నికల పట్ల విశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.



యువత, ప్రజలు మావోయిస్టుల ప్రబల్యానికి లోన కావద్దని అన్నారు.మావోయిస్టులకు సహకరించవద్దని తెలియజేశారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు మాయమాటలు చెప్తే నమ్మవద్దని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సహకరిస్తారని తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫబాద్ డిఎస్పీ సదయ్య, జైనురు సిఐ అంజయ్య, ఎస్ఐలు ప్రవీణ్,సందీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం వేలం..

**పెద్దపల్లి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**



పీడీఎస్ బియ్యం వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించని డిపాజిట్ డిడి నీ ఏప్రిల్ 8లోగా సమర్పించాలని అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రదేశాల్లో పౌర సరఫరాలు, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో భద్రపరచడం జరిగిందని, ఎంఎల్ఎస్ పెద్దపల్లి వద్ద 3 లక్షల 82 వేల 380 రూపాయల విలువ గల 352.38 క్వింటాళ్లు, ఎంఎల్ఎస్ సుల్తానాబాద్ వద్ద 9 లక్షల 150 రూపాయల విలువ గల 900.65 క్వింటాళ్లు, మంథని వద్ద 43 వేల రూపాయల విలువ గల 43 క్వింటాళ్ల బియ్యం భద్రపరచడం జరిగిందని, వీటిని ఏప్రిల్ 10న బహిరంగ మార్కెట్లో వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. %ూ% ఏప్రిల్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో దరఖాస్తు డిపాజిట్ డిడిని సమర్పించాలని, బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి, వేలం మొత్తం చెల్లించిన తర్వాత బియ్యం స్వాధీన పరుస్తామని అన్నారు. నిల్వ ఉంచబడిన విజయాన్ని తనిఖీ చేయాలనుకున్నవారు చేసుకోవచ్చని ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని శ్యామ్ లాల్ తెలిపారు.

# పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి సిర్పూర్(యు ) మండల పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లోని కేసుల ఫైళ్లను రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా మే లగాలని వారి యొక్క సమస్యలను ఓపిక తో విని చట్టపరిధిలో పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు.ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కుదిరేలా మంచి సేవలు అందించాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలతో మమేకమై ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించగలరని అన్నారు. ప్రజల ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే



స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య, జైనూరు సిఐ అంజన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



**గోదావరిఖని, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
శుక్రవారం రోజు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ సీఐ సీహెచ్.మంగమ్మ ఆధ్వర్యంలో అంతర్గాం,జీడీ నగర్,బసంత్ నగర్ గ్రామాలలో రామగుండం ఎస్ఐ శ్రీనివాస్,టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పావని మరియు అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి జరిపిన దాడులలో 8 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని,400 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా నాటుసారా తయారుచేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడులలో హెచ్ సి లు ప్రసాద్,రవీందర్ కానిస్టేబుల్స్ శ్రావణ్, తిరుపతి, రాజ్ కుమార్,ప్రశాంత్, రమేశ్ , నవీన్,శ్రీలత పాల్గొన్నారు.

## వేసవి కాలంలో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు...

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు...



**సుల్తానాబాద్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టామని అందులో భాగంగానే గట్టే పల్లి మానేరులోఅదనంగా మోటార్లు బిగించి నీరు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజు ల లక్ష్మీ రాజ మల్లు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వేసవికాలం నీటి ఎద్దడి తీర్చేందుకు మం డలంలోని గట్టేపల్లి మానేరు వాగులో అదనంగా మోటార్లను బిగించి,ప్రతి ఇంటికి త్రాగు నీ టి ఇబ్బందులు లేకుండా నిరంతరం నీరు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్ర జలు త్రాగు నీటి సమస్య రాకుండా శాశ్వత పరి ష్కారం కోసం మానేరు వాగు సందర్శించి క్షేత్ర సాయి పరిశీలించారు.అలాగే కాలనీలలో ఏలాంటి సమస్య వచ్చినవెంటనే స్పందించి వాటిని సరిచేస్తున్నామని పైప్ లైన్ లీకేజీలు ఉన్న త్వరితగతిన పూర్తి చేపడుతున్నామని తెలిపారు. ఎండాకాలంలో ఇబ్బందులు లేకుండా చూడడ మే లక్ష్యంగా పాలకవర్గంతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు గట్టేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రాం117వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను,సమ సమాజ నిర్మాణం కోసం,ఆత్మ గౌరవంగా బతుకుతు, నిరక్షరాస్యత నిర్మూలన కోసం ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ఆయన చేసిన కృషి తాము ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. ఉన్నతమైన పదవులలో ఉన్నప్పుడు ఆయన దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల శంకర్, మల్లారపు చినరాజం,నాతరి స్వామి, రొడ్డ శారద,జమ్మికుంట విజయ్, బండి రాము,ఆదర్శ వర్ధన్, చింతపండు శ్రీనివాస్,రోడ్డ శ్యామ్,మొగురం కన్నయ్య,ఎల్తురి శంకర్,బైరి శ్రీనివాస్, కన్నయ్య సింగ్,గోగర్ల రాజేశం,మేకల శ్రీనివాస్, రామగిరి శ్రీనివాస్, దాసరి ప్రతాప్,మంతెన కొమురయ్య, కేశవులు, అరకొండ శేఖర్,కాసర్ల యాదగిరి,సబ్బని రాజనర్సు,కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మంథని, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**



మంథని నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ పూసల సంఘం నాయకులు కావేటి సమ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుదిల్ల శ్రీను బాబు సమక్షంలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాలశ్రీనివాస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ మున్సిపల్ వైస్ చైర్మన్ సిపతి బానాయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి సందర్భంగా,జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు,షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ఆర్డీవో లోకేశ్వరరావు వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరైనారు. బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధునిగా, భారత దేశ తొలి ఉప ప్రధానిగా పనిచేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంస్కరణల ద్వారా విశేష కృషి చేశారని అన్నారు.వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. హరిత విప్లవం లో భాగస్వామిగా ఆహార,రక్షణ శాఖల మంత్రిగా 29 ఏళ్ల పాటు సేవలు అందించాలని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో చూపించారని అన్నారు. మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. విద్య అన్నింటికీ మూలమని విజయాలకు మార్గమని, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఎస్పి సదయ్య అన్ని శాఖల అధికారులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన

# భవన నిర్మాణాలను కూల్చివేస్తాం

**ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**



**అల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు నిర్మిస్తే చట్టపరపైన చర్యలు తీసుకొని కూల్చడం జరుగుతుందని అల్వాల్ మున్సిపల్ ఉప కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అల్వాల్ మున్సిపల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి ఓం శ్రీ సాయి నగర్ కాలనీ లయోలా కాలేజీ ప్రధాన రోడ్డులో ఇంటి నెంబర్1-5-908, కుమ్మరి బస్తీ ఎదురుగా, స్టిల్ట్2 అనుమతి పొంది, పై అంతస్తులపై అనధికారిక 3వ అంతస్తు మరియు పెంట్ హౌస్ నిర్మించడంతో సంబంధిత టౌన్ ప్లానింగ్ మున్సిపల్ సిబ్బంది కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గృహ నిర్మాణదారులు అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. మధ్యవర్తులు, దళారులను నమ్మి, వారి ద్వారా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకొని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. అల్వాల్ మున్సిపల్ సర్కిల్ ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని, అనుమతులకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలా అనుమతులు ఉంటే అలా నిర్మించాలని గృహ నిర్మాణదారులను కోరారు.

## ఇఫ్తార్ విందులో రాష్ట్ర సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**పాలేరు ఏప్రిల్ 5( నినాదం న్యూస్ ):** నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజామియ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముస్లింలు అత్యంత పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే రంజాన్ పండుగ ప్రతీ ఒకరికి సకల శుభాలు కలగచేయాలని రాయల నాగేశ్వరరావు కోరారు

# అక్రమ మట్టి దందా... ఆపేదెవరు?

- అధికార పార్టీ అండ దండలతో అక్రమ మట్టి వ్యాపారం...?
- ఆరోపిస్తున్న గుడిబండ గ్రామ ప్రజలు..
- మట్టి తోలుతున్న ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** గత ప్రభుత్వంలో అక్రమ మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎలా కొనసాగిందో మారిన కొత్త ప్రభుత్వంలో కూడా అక్రమ మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గత ప్రభుత్వ పాలకులను ల్యాండ్,సాండ్, అని విమర్శించిన ప్రస్తుత ప్రజాప్రతినిధులు తమ అనుచరులు అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న పట్టించుకోవడం లేదు అధికార పార్టీ అండదండలతోనే ఈ అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కోదాడ మండలంలోని గుడిబండ చెరువు నుండి రోజుకు వందల ట్రక్కుల మట్టి రవాణా అవుతుంది. ఖమ్మం నుండి జడ్చర్ల వరకు రహదారి విస్తరణతో పాటు కోదాడ పట్టణంలో భవన నిర్మాణాలు విపరీతంగా పెరుగుతుండడంతో మట్టి బంగారంగా మారింది దీంతో కాసులు కురిపించే వ్యాపారం మట్టి





వ్యాపారం అని భావించి అధికార పార్టీ అండ దండలు ఉన్నవారు ఈ వ్యాపారంలో కొనసాగుతున్నారు. కొందరు వ్యాపారాల కోసమే కండవులు మార్చుకుంటూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్న అధికార పార్టీల నాయకుల అడుగులకు మడుగులోత్తే అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.

### ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

గుడిబండ గ్రామంలోని చెరువు నుండి అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అక్రమ మట్టి వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అక్రమ వ్యాపారం పై ప్రశ్నించిన నాయకులు ఈ ప్రభుత్వంలో అక్రమంగా వ్యాపారం జరుగుతున్న ఎందుకు ప్రశ్నించడం లేదని వాళ్ళు నిలదీశారు వెంటనే మట్టి తొలకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# చలో తుక్కుగూడ ... భారీగా తరలి రావాలి




**అల్వాల్ ,ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్)** తుక్కుగూడ లో నిర్వహించే కాంగ్రెస్ నిర్వహించే బహిరంగ సభకుజన జాతర కు ఏర్పాట్లు విషయంపై ముఖ్య కార్యకర్తలతో సమావేశమైనారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం ప్రతి బూతు స్థాయి నుండి కార్యకర్తలను ఎక్కువ పెద్ద మొత్తంలో తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బాబు జగజీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో రాజ్ జితేంద్రనాథ్ ,లక్ష్మీకాంతరెడ్డి నిమ్మ అశోక్ రెడ్డి ,కొండల్ రెడ్డి, కృష్ణ గౌడ్ ,సీఎల్ యాదగిరి, ఉదయ్ ,సూర్య కిరణ్, దేవేందర్, నాగేశ్వరరావు ,భాస్కర్, శకుంతల నాయుడు, భవిత, గాయత్రి, శశికళ ,రమాదేవి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీరు కోసం రెండు కిలోమీటర్ల కాలినడక



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలోని కొమురవెల్లి గ్రామ పంచాయితీలోని ఎస్సీ కాలనీలో గత మూడు రోజులనుండీ నీళ్ళు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బోర్ ఉన్నప్పటికీ రిపేర్ చేయడానికి గ్రామపంచాయతీలో నిధులు లేవని స్థానిక పంచా యతీ సెక్రెటరీ తెలపడంతో ప్రజలు దాదాపుగా 2కిలోమీటర్ల దూరం నుంచి కాలి నడకన బిందల్లో నీళ్ల తీసుకువచ్చి దాహాన్ని తీర్చుకుంటున్నారు. మిషన్ భగీరథ నీళ్ల కూడా రాకపోవడంతో ప్రజలకు ,పశువులకు తాగడానికి గుక్కెడు నీళ్ల కరువయ్యాయి. కొమురవెల్లి ప్రజలు తమ దాహార్తిని తీర్చాలని ఉన్నత అధికారులకు రెండు చేతులు జోడిస్తున్నామని మీడియా సమక్షంలో తెలిపారు.



సినిమా నినాదం

# ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# రామాయణ దృశ్యకావ్యం

## ఆస్కార్ విజేతల సంగీతం

ఎన్ని సార్లు చూసిన మళ్లీ మళ్లీ చూడాలనిపించే అద్భుతమైన దృశ్య కావ్యం రామాయణం. ఈ ఇతిహాస కథతో ఇప్పటికే పదుల సంఖ్యలో సినిమాలు, సీరియల్స్ వచ్చిన విషయం తెలిసిందే. గతేడాది ప్రభాస్ కూడా ఆదిపురుష్ అంటూ మోషన్ క్యాప్చర్‌తో సినిమా తీసి ప్రేక్షకులను అలరించాడు. అయితే రామాయణం కాన్సెప్ట్‌తో మరో మూవీ రాబోతుంది. దంగల్ దర్శకుడు నితీష్ తీవారి మరోసారి ఈ ఇతిహాస కథను తెరపైకి తీసుకురావడానికి రెడీ అయ్యాడు. యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం కానుండగా.. త్వరలో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది.



ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీకి సంగీతం అందించడం కోసం ఇద్దరు ఆస్కార్ విన్నర్లు రాబోతున్నారట. ఇందులో ఒకరు ఇండియన్ ఆస్కార్ విన్నర్ ఏ ఆర్ రెహమాన్ కాగా.. ఇంకొకరు హాలీవుడ్ ఆస్కార్ విన్నర్ హన్స్ జిమ్మెర్. వీరిద్దరూ కలిసి రామయణం సినిమాకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై నితీష్ తీవారి ఏ ఆర్ రెహమాన్, హన్స్ జిమ్మెర్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ది లయన్ కింగ్, డార్క్ నైట్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు హన్స్ జిమ్మెర్. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.




# రష్మిక మందన్నా బర్త్‌డే

## పుష్ప-2 నుంచి లుక్ విడుదల

యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్ లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది. అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్ లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2దిరూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా ఆర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741